SK1 one NEWS HD
సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
RNI APTEL / 2018/76380
# సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రచురణ : కర్నూలు, నెల్లూరు గురువారం 19-2 -2026 సంపుటి :7 సంచిక :347 ఎడిటర్ : షేక్ నజీర్ అహ్మద్ పేజీలు : 8 వెల : 3-00

## పలాసలో ఏప్రిల్ కు ఆర్వోబీ

- జూన్ నుండి కేంద్రీయ విద్యాలయ తరగతులు
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



పలాస, **సీమకిరణం** పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మంగళవారం శ్రీకాకుళం జిల్లాలోని పలాస పట్టణంలో సుడిగాలి పర్యటన చేపట్టారు. ఉదయం 9 గంటలకు పలాస చేరుకున్న కేంద్ర మంత్రి తొలుత రైల్వే స్టేషన్ సమీపంలోని పై వంతెన పనులను సమీక్షించారు. ప్రాజెక్ట్ రిపోర్టును పరిశీలించి ప్రస్తుత స్థితిని ఆరా తీశారు. పనుల్లో ఆలస్యం జరుగుతోందని, రేయింబవళ్ళు పనులు జరగాలని స్పష్టం చేశారు. ఏప్రిల్ నాటికి వంతెనను అందుబాటులోకి తీసుకురావాలని అదేశించారు. రైల్వే వంతెన తో పాటు ఆనుకుని సర్వీసు రోడ్డు పనులు కూడా వేగంగా జరపాలని తెలిపారు. అనంతరం అక్కడి నుండి పలాస లోని నెమలికొండ ప్రాంతాలలో త్వరలో నిర్మాణం జరగనున్న కేంద్రీయ విద్యాలయ ప్రాంతాన్ని పరిశీలించారు. భవనాలు నిర్మాణం జరిగే తీరును ప్రాజెక్టు రిపోర్టు ద్వారా కేంద్ర మంత్రికి కలెక్టర్, ఆర్డీవో వివరించారు.

## 19న ఢిల్లీకి సిఎం రేవంత్ బృందం

- కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీకి పిలుపు
- కేబినేట్‌లో మార్పులు, చేర్పులుపై ఊహాగానాలు





## బిల్‌గేట్స్ పర్యటనపై జగన్ మీడియా విష ప్రచారం చేస్తోంది..

అమరావతి, **సీమకిరణం**
వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి అభివృద్ధి వ్యతిరేకి అని మరోసారి నిరూపితమైందని విమర్శించారు. బిల్‌గేట్స్ అమరావతి పర్యటనపై జగన్ విషం కక్కుతున్నారని ధ్వజమెత్తారు. జగన్ ఐదేళ్ల పాలన డిస్ట్రక్షన్‌కి సంకేతమని ఎద్దేవా చేశారు. కూటమి పాలన కన్‌స్ట్రక్షన్‌కు నిదర్శనమని ఉద్ఘాటించారు. అమరావతి వేదికగా మంత్రి కొలుసు పార్థసారథి మీడియాతో మాట్లాడారు. కూల్చివేతల ఆలోచన ఉన్న జగన్ రెడ్డి.. అమరావతి నిర్మాణం జరుగుతుంటే ఓర్చుకోలేకపోతున్నారని మంత్రి పార్థసారథి ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌ను బిల్‌గేట్స్ పొగడటంతో జగన్, సాక్షి మీడియా విష ప్రచారానికి పూనుకున్నారని ఫైర్ అయ్యారు. ఏపీ బాగుపడటం జగన్‌కు ఏమాత్రం ఇష్టం లేదని.. అందుకే తన అనుచరులతో బిల్స్‌గేట్స్ పర్యటనపై బురద చల్లిస్తున్నారని మండిపడ్డారు. ఎవరు ఎన్ని దుష్ప్రచారాలు చేసినా.. అభివృద్ధిలో వెనకడుగు వేసే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. జగన్ రెడ్డి అండ్ కోకి ప్రజలే తగినవిధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. జగన్ మీడియా విష ప్రచారం చేస్తోంది: మంత్రి అనగాని సత్యప్రసాద్
బిల్ గేట్స్ పర్యటనపై జగన్ మీడియా విష ప్రచారం చేస్తోందని ఏపీ రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం



చేశారు. రాష్ట్ర ప్రగతికి బిల్‌గేట్స్ అందిస్తున్న తోడ్పాటును చూసి జగన్ అండ్ కో ఓర్వలేకపోతున్నారని ధ్వజమెత్తారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో సాధిస్తున్న అభివృద్ధిని అడ్డుకునేందుకు జగన్ అండ్ కో కుట్రలు పన్నుతున్నారని ఫైర్ అయ్యారు.

### ఏపీకి వెన్నుదన్నుగా బిల్ గేట్స్ ఉన్నారు..

ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బిల్‌గేట్స్ సహకారంతో ఐటీ హబ్‌గా హైదరాబాద్ చరిత్ర సృష్టించిందని ఉద్ఘాటించారు. ఈనాడు ఆరోగ్య, వ్యవసాయ, విద్యా రంగాల్లో ఏపీకి వెన్నుదన్నుగా బిల్ గేట్స్ ఉన్నారని చెప్పుకొచ్చారు. ఏపీకి బిల్‌గేట్స్ రాకను బ్లూ మీడియా బ్యాచ్ జీర్ణించుకోలేకపోతోందని దుయ్యబట్టారు. గతంలోనూ అనేక పరిశ్రమలను ఏపీ నుంచి జగన్ అండ్ కో వెళ్లగొట్టారని మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

రోడ్లు శుభ్రం లేకపోతే

## అధికారులపై చర్యలు


- రోడ్లు శుభ్రం లేకపోతే అధికారులపై చర్యలు
- క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించాలి
- ఫీల్డ్‌కు వెళ్లని అధికారులను తొలగిస్తాం
- నెక్లెస్ రోడ్డులో మల్టీలెవల్ కారు పార్కింగ్
- కొత్త మేయర్లు, మున్సిపల్ చైర్మన్లకు ఒకరోజు శిక్షణ
- మున్సిపల్ శాఖపై సమీక్షలో సిఎం రేవంత్ వెల్లడి



హైదరాబాద్,**సీమకిరణం**
రోడ్లు శుభ్రంగా లేకపోతే అక్కడికక్కడే అధికారులపై చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఉదయం నుంచే ఫీల్డ్‌లో ఉండాలని, రోజూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పురపాలక శాఖపై మంగళవారం కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, కమిషనర్లు, సిబ్బందిపై సీఎం సీరియస్ అయ్యారు. త్వరలోనే ప్రతి జోన్‌లో వ్యక్తిగతంగా పర్యటించి పరిస్థితులను పరిశీలిస్తానని స్పష్టం చేశారు. చాలా మంది అధికారులు ఫీల్డ్‌లోకి వెళ్లడం లేదని, అలాంటి వారిని సస్పెండ్ చేస్తానని ముఖ్యమంత్రి వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్‌తో పాటు మూడు కార్పొరేషన్లలో శానిటేషన్, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ట్రాఫిక్ బాగా ఉన్న చోట పీపీపీ విధానంలో స్కై వాక్ బ్రిడ్జిల ఏర్పాటుపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

గంజాయి అదుపునకు

## కఠిన చర్యలు



అమరావతి,**సీమకిరణం**
ఏపీ అసెంబ్లీ సమావేశాలు రెండ్రోజుల విరామం అనంతరం మంగళవారం నాలుగవ రోజు ప్రారంభమయ్యాయి. శాసనసభ మొదలైన వెంటనే డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ఆంధ్రా ఒడిస్సా సరిహద్దులో గంజాయి నియంత్రణపై పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ప్రశ్న లేవనెత్తారు. హోం మంత్రి వంగలపూడి అనిత సమాధానమిస్తూ... ప్రస్తుతం రాష్ట్రంలో గంజాయి నియంత్రణలో ఉందని, కూటమి ప్రభుత్వం రాగానే గంజాయిపై ఉక్కుపాదం మోపినట్లు తెలిపారు. వైసీపీ హయాంలో రాష్ట్రం గంజాయి కేంద్రంగా మారిందని విమర్శించారు. గత ప్రభుత్వంలో నియంత్రణ లేకుండా పోయిందని హోంమంతి ఆరోపించారు.

## మండలిలో డిజిటల్ అటెండెన్స్ ఎందుకు పెట్టలేదు ?

### కల్తీ నెయ్యి వ్యవహారంలో ఇంకా అబద్దాల ప్రచారమేనా మీడియా పాయింట్ వద్ద విపక్షనేత బొత్స ఆగ్రహం

అమరావతి,**సీమకిరణం**
శాసనసభలో డిజిటల్ అటెండెన్స్ వ్యవస్థను అమలు చేసిన ప్రభుత్వం, అదే విధానాన్ని శాసనమండలిలో ఎందుకు అమలు చేయడంలేదని విపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. మండలి మీడియా పాయింట్‌లో మాట్లాడతూ ఈ అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక, దేవదేవుడి ప్రసాదంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనవసర ఆరోపణలు చేశారని బొత్స ఆరోపించారు. పందికొవ్వు, జంతువుల కొవ్వు కలిపారని ప్రచారం చేయడం బాధాకరమన్నారు. వాస్తవాలు తేలాలని సుప్రీంకోర్టు సిట్ నియమించిందని, దర్యాప్తులో కొన్ని ఆశ్చర్యకర విషయాలు బయటకు వస్తున్నాయని చెప్పారు. ప్రజలు జీర్ణించుకోలేని నిజాలు వెలుగులోకి వస్తున్నాయని వ్యాఖ్యానించారు. కల్తీ నెయ్యి సరఫరా చేస్తున్నారనే కారణంతో ఇందాపూర్‌ను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టారని, ఇప్పుడు అదే సంస్థ రూ.680కు నెయ్యి సరఫరా చేస్తోందని తెలిపారు. ఇందాపూర్ సంస్థకు హెరిటేజ్ ఫుడ్స్ సంబంధం ఉందని, ఇవన్నీ తాము సృష్టించిన ఆరోపణలు కాదని ? సంబంధిత సంస్థలే వెల్లడించాయని అన్నారు.



ఇందాపూర్‌ను అడ్డుపెట్టుకుని హెరిటేజ్ దోపిడీకి ఎ÷–లాన్ చేసిందని, దేవుడి పేరుతో రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నం చేశారని ఆరోపించారు.
సభలో ఇందాపూర్ అంశంపై చర్చకు ఎందుకు అనుమతించలేదని ప్రశ్నిం చారు. టాయిలెట్లలో వాడే కెమికల్స్ లడ్డూలో కలిపారని సీఎం మాట్లాడటం దురదృష్టకరమన్నారు. చంద్రబాబు అధికార దాహంతో ఏ స్థాయికైనా వెళ్తారని విమర్శించారు. ఆయన దోపిడీపై ఎంతవరకైనా పోరాడుతామని స్పష్టం చేశారు.

## గంజాయితో మహాశివుడికి అపచారం

- దుండుగుల దుందుడుకు చర్యలపై సిపి ఆగ్రహం
- తక్షణ చర్యలకు సజ్జన్నార్ ఆదేశం
- గంజాయి బ్యాచ్‌ను పట్టుకునేందుకు గాలింపు చర్యలు




## ఇతర దేశాల ఆదేశాలు ఇక్కడ పనిచేయవు

- బంగ్లాసార్వభౌమాధికారంలో వేలుపెట్టనీయం
- భారత్ లక్ష్యంగా విమర్శలు చేసిన యూనస్
- 'సెవెన్ సిస్టర్స్'తో బంగ్లాదేశ్ అపారమైన ఆర్థిక సామర్థ్యాన్ని కలిగి ఉంది



సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
RNI APTEL / 2018/76380
సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
గురువారం 19-2-2026

## సంపాదకీయం

# వన్యప్రాణులను కాపాడుకుందాం !

ఇటీవల పెద్దపులులు జనావాసాల్లోకి వచ్చి హడలెత్తించాయి. అడపాదడపా చిరుతలు వస్తూనే ఉన్నాయి. అక్కడక్కడా ఎలుగుబంట్లు దాడి చేస్తున్నాయి. కొన్ని జిల్లాల్లో అడవిపందులు, జింకలు పంటలపై దాడులు చేస్తున్నాయి. ఏనుగులు కూడా పంటలను ధ్వంసం చేస్తున్నాయి. ఇకపోతే కోతుల దాడికి హద్దే లేకుండా పోయింది. ఇలా ఇవన్నీ జనావాసాల్లో ఎందుకు వస్తున్నాయో జనాలు ఆలోచించడంలేదు. ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ఇవన్నీ ఇలా జనావాసాల మీద పడడానికి కారణం మనమే. అడవులను, కొండలను ధ్వంసం చేసిన పాపానికి భయాన్ని అనుభవిస్తున్నాం. ఇప్పటికీ ఈ విధ్వంసం ఆగడం లేదు. ఆపాలన్న ఆలోచన రావడం లేదు. మనమే ప్రకృతిని ఇలా విధ్వంసం చేస్తూ పోతే ఇకముందు తరాలు ఇంతకు మించి దారుణాలు ఎదదుర్కోక తప్పదు. వానరాలు ఊళ్లమీద పడి విధ్వంసం సృష్టిస్తున్నాయి. ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా సంచరించే పులులు, చిరుతలు, ఏనుగులు, ఎలుగుబంట్లు వంటి వన్యమృగాలు ఇవాళ మన గడప వరకూ వచ్చేస్తున్నాయి. వన్య ప్రాణులు అడవి దాటి, జనారణ్యంలోకి రావడానికి ప్రధాన కారణం? మనం అడవిగా భావిస్తున్న ప్రాంతంలో అవి జీవించలేకపోవడం. వాటికి కావాల్సిన ఆహారం, నీరు సమృద్ధిగా వుంటే, అవి బిక్కుబిక్కుమంటూ రోడ్ల మీదకు రావు. మనిషిలోని నాగరిక లాభాపేక్ష వృక్ష, జంతు, పక్షి జాతుల క్షీణతకు దారితీస్తోంది. పర్యావరణ పరిరక్షణలో అడవుల పాత్ర కీలకం. కానీ, భారతదేశంలో జనాభా విస్ఫోటనం వల్ల వ్యవసాయాభివృద్ధి, పారిశ్రామికీకరణ, నగరీకరణ, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, జలవిద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం, రోడ్లు, రైలు మార్గాల అభివృద్ధి వంటి కార్యకలాపాలతో అడవుల విస్తీర్ణం క్రమంగా తగ్గుతోంది. ఫలితంగా పర్యావరణ సమతుల్యత లోపిస్తోంది.

వన్య మృగాలను చూసినప్పుడు, వాటిని హింసించకుండా అధికారులకు తెలియజేసే ప్రయత్నాలు రావాలి. గ్రామాల్లో చైతన్య కార్యక్రమాలు నడపాలి. సంబంధిత ప్రభుత్వ శాఖలు సరైన సమయంలో సరైన చర్యలు తీసుకోవడం, ప్రజలు ఆత్మరక్షణ చేసుకుంటూనే, హింసకు దూరంగా ఉండి అధికారులకు సమాచారం అందించడం అత్యవసరం. కేరళలో 'వన్యమృగ బీటర్లు' వంటి స్వచ్ఛంద సంఘాలు వన్య మృగాలను పట్టి, అడవుల్లో విడిచిపెడతారు. అలాగే, సోలార్ ఫెన్సింగ్, బయోఫెన్సింగ్ వాడుతారు. వన్యప్రాణులను మన 'అతిథులు'గా చూడాలి. వాటిని తిరిగి అడవిలోకి పంపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో అడవుల పునరుద్ధరణకు పూనుకోవాలి. చిన్నా, పెద్ద తేడా లేకుండా పర్యావరణం పట్ల అవగాహన కలిగించాలి. మనిషిని, వన్యమృగాన్ని రక్షించే ఏకైక మార్గం?అడవులను, పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న సంగతి గుర్తించాలి. అడవులను నరికివేయడం,ఖనిజాల వెలికితీత పేరుతో కొండలను ధ్వంసం చేయడం వల్ల జరుగుతున్న దుష్పరిణామం ఇది. సహజవనరులను దోచుకోవడానికి అటవీ భూములను కట్టబెట్టడం, అభివృద్ధి పేరుతో ప్రకృతి సిద్ధమైన సహజ ఆవాసాలను, టూరిజం పేరుతో కొండలు, గుట్టలను ఛిద్రం చేయడం వంటి దుశ్చర్యల ఫలితమే ఈ ఫలితం అని గుర్తించాలి. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకల్లోని అటవీ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఇది కేవలం వన్యమృగాల దూకుడు మాత్రమే కాదు, మనిషి దుందుడుకు చర్యలకు ప్రతిస్పందన కూడా! అ వన్యప్రాణుల వలసకు మూల కారణం మానవాభివృద్ధి తెచ్చిన దురాశ. దేశంలో 1951లో 40.4 శాతం అటవీప్రాంతం ఉండగా, ఇప్పుడది 21.7 శాతానికి తగ్గినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఫాస్ట్ ట్రాక్ ప్రాజెక్టులు, మైనింగ్, రోడ్లు, రియల్ ఎస్టేట్‌లు సహజ అడవులను మింగేస్తున్నాయి. దాదాపు 70 శాతం మంది భారతీయులు అడవులకు సమీపంలోనే నివసిస్తున్నారు.

మనిషి- వన్యప్రాణుల సంఘర్షణ వల్ల ప్రతి సంవత్సరం 500 మందికి పైగా మరణిస్తున్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఇది వందలాది వన్యమగాల మరణాలకూ కారణమౌతోంది. 'భూమి మనందరి ఆస్తి కాదు'. కానీ మనం అడవులను సొంత 'ఆస్తి'గా భావిస్తూ విధ్వంసానికి పాల్పడుతుండటం వల్లే ప్రకృతి తిరుగుబాటు చేస్తోంది. ఇటీవల తెలంగాణ,తూర్పుగోదావరి జిల్లా ప్రజలకు కొన్ని రోజుల పాటు కంటిమీద కునుకు లేకుండా చేసిందో పెద్దపులి. ఎట్టకేలకు అటవీశాఖ సిబ్బంది దానికి మత్తు ఇంజక్షన్ ఇచ్చి పట్టుకున్నారు. తెలంగాణలోని జనగామ, సిద్ధిపేట జిల్లాల పరిధిలోనూ పెద్దపులి సంచారం కలకలం రేపింది. ఇళ్లలోకి, పంట పొలాల్లోకి పులి తదితర జంతుజాలం వచ్చేస్తున్నాయి. ఏనుగులు సైతం పంట పొలాల్లోకి వచ్చి ధ్వంసం చేస్తున్న ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. నెమళ్లు వంటి అరుదైన పక్షులకూ భద్రత లేకుండాపోయింది.

ఇది సహజ పర్యావరణ వ్యవస్థలను భంగపరచడంతో పాటు, జీవవైవిధ్యాన్ని నిర్వీర్యం చేస్తోంది. ఒక చెట్టు పడిపోతే పది చెట్లను నాటడం అలవాటు చేయాలి. ఇప్పుడు దేశానికి కావాల్సింది అటవీ సంరక్షణ, ప్రకృతి విధ్వంసం ఆపడం. అడవుల నరికివేతను అరికట్టాలన్న దృఢనిర్ణయం, మానవుల నుంచి రక్షణ కల్పించడం అన్నది ఉద్యమంగా సాగాలి. ప్రకృతి మనకు ఇచ్చిన బహుమతి అడవి. మనం దాన్ని కాపాడుకోవడం ద్వారా మనలను మనం రక్షించుకోవాలి. ప్రకృతిపై మనిషికి అధికారం లేదు. బాధ్యత మాత్రమే వుంది అన్న విషయాన్ని గుర్తించాలి. అప్పుడే వన్యప్రాణులకు రక్షణ ఉంటుంది.

# గంజాయితో మహాశివుడికి అపచారం

హైదరాబాద్,ఫిబ్రవరి 18:శివరాత్రి పర్వదినం వేళ గంజాయి బ్యాచ్ రెచ్చిపోయింది. దేవాలయం వద్ద శివునికి గంజాయిని ప్రసాదంగా సమర్పించబోయారు కొందరు ప్రబుద్ధులు. అంతేకాదు.. దీనిని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఆ వీడియో కాస్తా వైరల్‌గా మారింది. దీనిని చూసిన నెటిజన్లు.. సదరు వ్యక్తుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విషయాన్ని నేరుగా హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌కి దృష్టికి తీసుకెళ్లారు. ఈ వ్యవహారంపై సీరియస్‌గా స్పందించిన సీపీ సజ్జనార్.. వీడియోలోని వ్యక్తులపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసు సిబ్బందిని ఆదేశించారు. సీపీ ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు.. సదరు గంజాయి బ్యాచ్‌ను పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసుల కథనం ప్రకారం.. హైదరాబాద్‌లోని శంషాబాద్ ధర్మగిరి దేవాలయం వద్ద మహా శివునికి గంజాయిని ప్రసాదంగా పెడుతున్నామంటూ కొందరు యువకులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దేవుడికి అందరూ కొబ్బరికాయ కొడితే.. తాము ప్రత్యేకంగా గంజాయి పెడుతున్నామంటూ వీడియోలో వివరించారు. దీనిని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు.

ఈ వీడియో వైరల్ కావడంతో నెటిజన్లు.. నగర సీపీ సజ్జనార్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాలతో వీడియోను పరిశీలించి.. సదరు యువకులు బడంగ్‌పేట్‌కు చెందిన చరణ్‌తోపాటు అతడి స్నేహితులుగా పోలీసులు గుర్తించారు. వారిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ తరహా రీల్స్ పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని యువకులను నగర సీపీ వీసీ సజ్జనార్ హెచ్చరించారు.

# ఇతర దేశాల ఆదేశాలు ఇక్కడ పనిచేయవు

ఢాకా,ఫిబ్రవరి18 బంగ్లాదేశ్‌లో రాడికల్ శక్తులకు సహాయం చేయడం, మైనారిటీ హిందువులను రక్షించడంలో విఫలమయ్యారని విమర్శలు ఎదుర్కొంటున్న బంగ్లా తాత్కాలిక పాలకుడు మహ్మద్ యూనస్ దిగిపోతూ భారత్‌పై తన అక్కసును వెళ్లగక్కారు. భారతదేశ సార్వభౌమాధికారాన్ని ధిక్కరిస్తూ, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. 2024లో హసీనా తన పదవికి రాజీనామా చేసి, భారత్ పారిపోయి వచ్చిన తర్వాత యూనస్ అధికారం చేపట్టి బంగ్లాలో భారత వ్యతిరేకతను పెంచి పోషించాడు. తాజాగా ఆయన చేసిన ప్రసంగంలో భారత్‌పై తన వ్యతిరేకతను వెల్లడించారు. విదేశాంగ విధానంలో బంగ్లాదేశ్ సార్వభౌమాధికారం, గౌరవం, స్వాతంత్ర్యాన్ని తిరిగి పొందిందని, ఇకపై ఇతర దేశాల ఆదేశాలపై పనిచేయదని చెప్పారు. భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటూ ఈ వ్యాఖ్యలు చేశాడు. భూటాన్, నేపాల్, 'సెవెన్ సిస్టర్స్'తో బంగ్లాదేశ్ అపారమైన ఆర్థిక సామర్థ్యాన్ని కలిగి ఉందని చెప్పారు. భారతదేశంలోని అంతర్భాగమైన 7 ఈశాన్య రాష్ట్రాలను ఉద్దేశించి యూనస్ ఈ వ్యాఖ్యలు చేశారు.

తన హయాంలో చైనా, జపాన్, యూఎస్‌ఏ, యూరప్‌తో బంగ్లా సంబంధాలను పెంచానని, భారతదేశ వ్యూహాత్మక 'సిలిగురి కారిడార్'కు సమీపంలోని తీస్తా నదిపై చైనా సహాయంతో ప్రాజెక్టులు కడుతున్నామని చెప్పారు. ఇదే కాకుండా బంగ్లాదేశ్ సైన్యాన్ని విదేశాల దురాక్రమణను ఎదుర్కోవడానికి బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు. ఇది భారత్‌ను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యగా పరిగణిస్తున్నారు. తాజాగా జరిగిన బంగ్లాదేశ్ ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్పీ) సంచలన విజయం సాధించింది. ఆ పార్టీ అధ్యక్షుడు తారిఖ్ రెహ్మాన్, బంగ్లాదేశ్ ప్రధానిగా 17న ప్రమాణస్వీకారం చేశారు. అయితే, దిగిపోతూ కూడా యూనస్ తన భారత వ్యతిరేకతను దాచుకోలేదు. పరోక్షంగా భారత్‌తో బంగ్లా సంబంధాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేశారు.

# వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ క్లీన్‌స్వీప్

**పది మున్సిపాలిటీల్లో హస్తం హవా**

**అన్నింటా కాంగ్రెస్ చైర్మన్ల ఎన్నిక**

వరంగల్,ఫిబ్రవరి18 ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మొత్తం 12 మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసింది. ఆ జాబితాలోని 10 మున్సిపాలిటీలలో ఆ పార్టీకి స్పష్టమైన మెజారిటీ వచ్చింది. ఇక హంగ్ ఏర్పడిన తొర్రూర్, జనగామ మున్సిపాలిటీలు లక్కీ డ్రా ద్వారా చైర్మన్ పదవులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. తొర్రూరు, జనగామలో సోమవారం పరస్పర విమర్శలు, ఆరోపణల మధ్య ఉద్రిక్తత నెలకొంది. అయితే అనూహ్యంగా ఇక్కడ ఎన్నికను వాయిదా వేశారు. దీంతో మంగళవారం తిరిగి ఎన్నికల నిర్వహించారు. జనగామ మున్సిపాలిటీ చైర్ పర్సన్‌గా బాలామణి (కాంగ్రెస్), వైస్ చైర్మన్: పర్వతాలు (బీఆర్ఎస్) ఎన్నికయ్యారు. తొర్రూరు మున్సిపాలిటీ చైర్మన్: తూనం శ్రవణ్ (కాంగ్రెస్)వైస్ చైర్ పర్సన్: రజిని ఎన్నికయ్యారు. డోర్నకల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్: కుండేటి రాజకుమారివైస్ చైర్మన్: లావణ్య ఎన్నికయ్యారు. భూపాలపల్లి మున్సిపాలిటీ చైర్మన్: బుర్ర కొమురయ్యవైస్ చైర్మన్: శ్రీనివాస్ ఎంపికయ్యారు. ఇదిలావుంటే తొర్రూరు మున్సిపాలిటీ పీఠం బీఆర్ఎస్‌కు దక్కకుండా ఉండాలని కాంగ్రెస్ నీచ రాజకీయాలకు పాల్పడిందని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో చైర్మన్ ఎన్నికను మంగళవారానికి వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కించు కునేందుకు కాంగ్రెస్ కుట్రలు పన్నిందన్నారు. ఈ క్రమంలోనే మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు వెళ్లకుండా ఇంచార్జిలు మధుసూదనాచారి, సత్యవతి రాథోడ్‌ను పోలీసులు అడ్డుకున్నారు. తొర్రూరు వెళ్లకుండా మహబూబాబాద్‌బులోనే సత్యవతి రాథోడ్‌ను హౌస్ అరెస్టు చేశారు. ఇక మధుసూదనచారిని హన్మకొండ శాంతినికేతన్ అపార్ట్‌మెంట్‌లో సుబేదారి పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా సోమవారం నాడు ఉద్రిక్త వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. నిన్న ఉద యం 10 గంటలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తొమ్మిది మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లతో కలిసి తొర్రూరుకు చేరుకున్నారు. అయితే, అన్నారం రోడ్డు వద్ద ఆయనను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా, బీఆర్ఎస్ కార్యకర్తలు అభ్యంతరం



తెలుపడంతో కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. మరోవైపు ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, ఆమె అత్త ఝాన్సీరెడ్డి మున్సిపల్ కార్యాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసనకు దిగారు. మాజీ మంత్రి దయాకర్‌రావును అడ్డుకోవడమేంటని ఆగ్రహం వ్యక్తంచేశారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య తొర్రూరు మున్సిపాలిటీ కార్యాలయానికి చేరుకునే క్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకు న్నాయి. ఒకే ఓటును రెండుచోట్ల వినియోగించొద్దని అంటూ ఖమ్మం

-వరంగల్ జాతీయ రహదా రిపై కారుకు అడ్డంగా బైఠాయించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో తొర్రూరు డీఎస్పీ కృష్ణకిశోర్ లాఠీచార్జ్ చేసి కార్యకర్తలను చెదరగొట్టి, ఎంపీని అనుమతించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది.

# 19న ఢిల్లీకి సిఎం రేవంత్ బృందం

హైదరాబాద్,ఫిబ్రవరి18

తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ బృందం ఈ నెల 19న ఢిల్లీకి వెళ్లనుంది. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మారుతున్న రాజకీయ సమీకరణలు, పార్టీ బలోపేతం , భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు ఏఐసీసీ అగ్ర నాయకత్వం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రివర్గంలోని పలువురు కీలక మంత్రులు ఈ పర్యటనలో పాల్గొనబోతున్నారు. వీరితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా ఈ సమావేశంలో భాగస్వామి కానున్నారు. 19వ తేదీ ఉదయం ఢిల్లీకి చేరుకోనున్న వీరు, కాంగ్రెస్ అగ్ర నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ , కేసీ వేణుగోపాల్‌తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. రాష్ట్రంలో పాలన మొదలై రెండేళ్లు దాటిన క్రమంలో, క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిపై నివేదిక ఇవ్వనున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఈ భేటీ తర్వాత తెలంగాణ క్యాబినెట్‌లో మార్పులు లేదా చేర్పులు ఉండొచ్చనే ఊహాగానాలు కూడా

రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి. ఖాళీల భర్తీతో పాటు పలువురి మంత్రి పదవుల్లో మార్పులు చేర్పులు చోటుచేసుకునే వీలుందని అంటున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలవుతున్న సంక్షేమ పథకాలు, ముఖ్యంగా గ్యారెంటీల అమలు తీరుపై అధిష్టానం సమీక్షించనుంది. అలాగే ఇటీవల వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాలపైనా కాంగ్రెస్ అగ్రనాయకత్వం సంతృప్తితో ఉంది. ప్రభుత్వ పనితీరుతో పాటు పార్టీ నిర్మాణం, సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేయడం , పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీపై అధిష్టానం దిశానిర్దేశర చేయనుంది. అలాగే విపక్షాల విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టడం , భవిష్యత్తు ఎన్నికల వ్యూహాల గురించి రాహుల్ గాంధీ స్వయంగా నాయకులకు సూచనలు చేసే అవకాశం ఉంది. కాంగ్రెస్ అధిష్టానం ప్రస్తుతం వివిధ రాష్ట్రాల నాయకులతో వరుస సమావేశాలు నిర్వహిస్తోంది. అందులో భాగంగానే 19వ

తేదీ ఉదయం తెలంగాణ నేతలతో సమావేశమై, అదే రోజు సాయంత్రం మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంతో భేటీ కానుంది.

రాష్ట్రంలో పార్టీ స్థితిగతులను మెరుగుపరచడంతో పాటు, ప్రభుత్వం , పార్టీ మధ్య సమన్వయాన్ని పెంచడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.

# సంబంధం లేని అంశాలతో సభలో డ్రామా

అమరావతి,ఫిబ్రవరి18 శాసనమండలిలో వైసీపీ సభ్యుల ఆందోళనపై ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ మాత్రం సంబంధం లేని అంశాలని సభ దృష్టికి తీసుకొొచ్చి.. సభలో పెద్ద డ్రామా సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. హిందూ దేవుళ్లపై పగబట్టినట్టుగా వైసీపీ సభ్యులు ప్రవర్తిస్తున్నారని ఫైర్ అయ్యారు. హెరిటేజ్‌కు, తిరుపతి లడ్డూకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. సంబంధం లేని సంస్థను తిరుపతి లడ్డూ వివాదంలోకి తీసుకువచ్చి రాద్ధాంతం చేస్తున్నారని దుయ్యబట్టారు.తిరుమల పవిత్రతను దెబ్బతీసింది ఎవరని చిన్న పిల్లలను అడిగినా చెబుతారని

అచ్చెన్నాయుడు అన్నారు. తిరుమల పవిత్రతను వైసీపీ నేతలు, జగన్ కుటుంబం దారుణంగా దెబ్బతీసిందని ధ్వజమెత్తారు. జగన్ బాబాయే తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందని ఒప్పుకొన్నారని ప్రస్తావించారు. చేసిన తప్పిదానికి లెంపలేసుకోవాల్సింది పోయి.. ఇంకా వెనకేసుకొొచ్చి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఆధారాలు ఉంటే చూపించాలని వైసీపీ సభ్యులను చైర్మన్ కోరాలని అన్నారు. తిరుమల లడ్డూ విషయంలో.. యావత్ హిందూ సమాజం జగన్ అండ్ కోను ఛీకొడుతోందని అచ్చెన్నాయుడు అన్నారు. సభను పక్కదారి పట్టించాలనే ఉద్దేశంతో వైసీపీ సభ్యులు ఆందోళన చేస్తున్నారని మండిపడ్డారు.

# అన్నదాతకు 'యాప్' ఉరి!

## సాంకేతికత ముసుగులో సాగును చంపేస్తున్న సర్కార్!?

తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం అంటేనే ఒక పోరాటంగా మారిపోయింది. ఆకాశం వైపు చూసి వర్షం కోసం ఎదురుచూడటం రైతుకు అలవాటే కానీ, ఇప్పుడు ఒక బస్తా యూరియా కోసం చేతిలో ఉన్న స్మార్ట్ ఫోన్ వైపు దీనంగా చూడాల్సి రావడం రాష్ట్ర సాగు చరిత్రలోనే అత్యంత దారుణమైన ఘట్టం. పారదర్శకత పేరుతో



**వెంక గారి భూమయ్య**

**సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ 9848559863**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'యూరియా బుకింగ్ యాప్' ప్రస్తుతం క్షేత్రస్థాయిలో అన్నదాతల పాలిట యమపాశంగా మారింది. పంట తొలి దశలో అత్యంత కీలకమైన యూరియాను పంపిణీ చేయడంలో ప్రభుత్వం అనుసరిస్తున్న అనాలోచిత విధానాలు సాగు రంగాన్ని కుదేలు చేస్తున్నాయి.

### యాప్‌లో నిల్వలు సున్నా.. రైతు కళ్లలో కన్నీరు

రాష్ట్రవ్యాప్తంగా సాగు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. వరి, మక్కజొన్న వంటి పంటలు ఇప్పుడు పూత మరియు ఖాత దశకు చేరుకున్నాయి. కంకి బలంగా రావాలన్నా, గింజ గట్టి పడాలన్నా ఈ సమయంలో నత్రజని (యూరియా) అందించడం తప్పనిసరి. కానీ, రైతులు ఫర్టిలైజర్ షాపుల దగ్గరకు వెళ్తే అధికారులు మరియు డీలర్లు 'యాప్' మంత్రం జపిస్తున్నారు. ప్రభుత్వం యూరియా పంపిణీని యాప్ పరిధిలోకి తీసుకురావడంతో, అందులో స్టాక్ ఉంటేనే



బస్తా ఇవ్వాలనే నిబంధన పెట్టారు. అయితే, దురదృష్టవశాత్తు గత కొద్ది రోజులుగా ఈ యాప్‌లలో స్టాక్ నిల్వలు 'జీరో' అని చూపిస్తున్నాయి. గోడౌన్లలో బస్తాలు మూలుగుతున్నా, యాప్‌లో పర్మిషన్ లేదనే సాకుతో రైతులకు ఎరువులు నిరాకరిస్తున్నారు. ఈ జాప్యం వల్ల పంట ఎదుగుదల ఆగిపోయి, దిగుబడి గణనీయంగా తగ్గే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

?డిజిటల్ అక్షరాస్యత లేని రైతుపై సాంకేతిక భారం

?తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లోని వేలాది మంది రైతులకు కనీసం స్మార్ట్ ఫోన్ వాడటం కూడా తెలియదు. ఇప్పటికీ సాధారణ ఫోన్లు వాడుతూ, కేవలం ఫోన్ కాల్స్ కే పరిమితమయ్యే అన్నదాతలపై ఈ 'డిజిటల్ బుకింగ్' భారం మోపడం ఎంతవరకు సమంజసం? ప్రభుత్వం తన అసమర్థతను దాచుకోవడానికి సాంకేతికతను ఒక సాకుగా వాడుకుంటోందని విమర్శలు వస్తున్నాయి. ప్రతి రైతు దగ్గర స్మార్ట్ ఫోన్ ఉంటుందని భావించడం ప్రభుత్వ అవివేకమే అవుతుంది. ఒకవేళ ఫోన్ ఉన్నా, సర్వర్ డౌన్ సమస్యలు, నెట్‌వర్క్ ఇబ్బందులు రైతులకు చుక్కలు చూపిస్తున్నాయి. బుకింగ్ కోసం మీ-సేవ కేంద్రాల చుట్టూ, ఇంటర్నెట్ సెంటర్ల చుట్టూ తిరగలేక రైతు తన సాగు పనులను వదులుకోవాల్సి వస్తోంది. టెక్నాలజీ అనేది సామాన్యుడికి వెసులుబాటు కల్పించాలి కానీ, అతన్ని ఇబ్బందుల పాలు చేసే సంకెళ్లుగా మారకూడదు.

### పెట్టుబడి వృధా.. ఆర్థిక సంక్షోభం వైపు అడుగులు

?రైతు ఇప్పటికే విత్తనాలు, దుక్కులు, కూలీలు మరియు పురుగుల మందుల కోసం వేల రూపాయలు అప్పులు చేసి పెట్టుబడి పెట్టాడు. ఈ దశలో యూరియా అందకపోతే ఆ పెట్టుబడి అంతా వృధా అయ్యే పరిస్థితి కనిపిస్తోంది. చాలా చోట్ల రైతులు ఎరువుల కోసం అర్ధరాత్రి నుండే ఫర్టిలైజర్ షాపుల ముందు పడిగాపులు కాస్తున్నారు. ఎండలో గంటల తరబడి నిల్చున్నా, చివరకు యాప్ సమస్య అని చెప్పి ఖాళీ చేతులతో వెనక్కి పంపడం వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోంది. ఇది కేవలం ఒక బస్తా ఎరువు సమస్య కాదు, ఒక కుటుంబం యొక్క జీవనాధార సమస్య. ప్రభుత్వం ఈ క్లిష్ట పరిస్థితిని గమనించకుండా కేవలం డిజిటల్ లెక్కలకే పరిమితమైతే, అది గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది.

### రాజకీయ పర్యవసానాలు మరియు ప్రభుత్వానికి హెచ్చరిక

?అన్నదాత ఆగ్రహం ఏ ప్రభుత్వానికైనా ప్రమాదకరమే. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఎరువుల కోసం రోడ్లపైకి వస్తున్న రైతులను చూస్తుంటే పరిస్థితి చేయి దాటుతోందని అర్థమవుతోంది. ఓట్ల కోసం పథకాలు ప్రకటించడం కాదు, సాగుకు అవసరమైన ఎరువులను సకాలంలో అందించడమే అసలైన రైతు పక్షపాతమని వారు గుర్తు చేస్తున్నారు. ఈ అసంతృప్తి ఇలాగే కొనసాగితే, రానున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ తగలడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. రైతు కన్నీటిపై అధికారం నిలబడదని పాలకులు గుర్తించాలి.

### యాప్ రద్దు - రైతులకు భరోసా! తక్షణ డిమాండ్

ఇప్పటికైనా ప్రభుత్వం మొండివైఖరి వీడాలి. రైతుకు కావాల్సింది ఎరువు, యాప్ లో అంకెలు కాదు. పాత పద్ధతిలోనే ఫర్టిలైజర్ డీలర్ల వద్ద మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (ప్యాక్స్) ద్వారా ఆధార్ కార్డు ఆధారంగా నేరుగా యూరియా అందేలా చూడాలి. ప్రతి మండలం మరియు జిల్లా కేంద్రంలో నిల్వలను అందుబాటులో ఉంచాలి. కొరత రాకుండా ముందుగానే అంచనా వేసి సరఫరా పెంచాలి. ప్రభుత్వ యంత్రాంగం కేవలం పర్యవేక్షణకు పరిమితమై, రైతు సహకార సంఘాల...

## మరో మూడు మున్సిపల్ ఛైర్మన్ల ఎంపిక వాయిదా

హైదరాబాద్,ఫిబ్రవరి17 తెలంగాణలో మున్సిపాలిటీ ఛైర్మన్ల ఎన్నిక కొనసాగుతోంది. సోమవారం 105 మున్సిపాలిటీలకు ఛైర్మన్ల ఎన్నిక పూర్తి కాగా.. మిగిలిన 11 మున్సిపాలిటీ ఛైర్మన్ల ఎన్నికలు ఇవాళ నిర్వహించారు. అయితే, వివిధ కారణాల వల్ల మూడు మున్సిపాలిటీల్లో ఎన్నిక మళ్లీ వాయిదా పడింది. ఇబ్రహీంపట్నం, క్యాతన్‌పల్లి, ఖానాపూర్ మున్సిపాలిటీల్లో ఎన్నికలు వాయిదా వేస్తున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ అభ్యర్థి సుదర్శన్‌రెడ్డి మున్సిపల్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. అయితే, హైకోర్టు ఈ ఎన్నికపై స్టే విధించడంతో ఆయనకు అధికారులు ధ్రువీకరణ పత్రం ఇవ్వలేదు.

## కెసిఆర్‌కు సిఎం రేవంత్ తదితరుల శుభాకాంక్షలు




హైదరాబాద్,ఫిబ్రవరి18 ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని, పలు సోషల్ మీడియా ప్లాట్‌ఫాంల ద్వారా చేసిన ప్రకటనల్లో వారు ఆకాంక్షించారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, పలు రాజకీయ పార్టీల నేతలు, సినీ తారలు, పలు రంగాలకు చెందిన ప్రముఖులు కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, మల్లు భట్టి విక్రమార్క, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఏపీ ప్రధాన ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఏపీ మంత్రి నారా లోకేష్, తెలంగాణ రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ, కేంద్ర మంత్రి బండి సంజయ్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్, విజయ సాయి రెడ్డి మెగాస్టార్ చిరంజీవి తదితరులు ఉన్నారు. కకాగా తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులకు కేసీఆర్ ధన్యవాదాలు తెలిపారు

## హారిక డ్రగ్స్ పరిశ్రమలో పేలిన రియాక్టర్

సంగారెడ్డి,ఫిబ్రవరి17 జిల్లాలోని గుమ్మడల మండలం హారిక డ్రగ్స్ పరిశ్రమలో రియాక్టర్ పేలింది. గుమ్మిడదల కేంద్రంలోని హారిక డ్రగ్స్ పరిశ్రమలో మంగళవారం రాత్రి రియాక్టర్ పేలింది. పేలుడు తీవ్రతతో పక్కనే ఉన్న ప్రహరీ గోడ కూలింది. ఘటన సమయంలో పరిశ్రమలో కార్మికులు విధుల్లో ఉన్నట్టు సమాచారం. పేలుడు శబ్దంతో పరిసర ప్రాంతాల్లో భయాందోళన వాతావరణం కనిపిస్తోంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. గాయాల వివరాలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. పేలుడు కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు.

## శ్రీలంక ప్రభుత్వం సంచలన నిర్ణయం

కొలంబో,ఫిబ్రవరి18 శ్రీలంక ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఎంపీల పెన్షన్లను పూర్తిగా రద్దు చేసింది. దీనికి సంబంధించిన బిల్లు పార్లమెంట్‌లో మంగళవారం ఆమోదం పొందింది. 225 మంది సభ్యులు కలిగిన సభలో 154 మంది ఈ బిల్లుకు అనుకూలంగా ఓటేశారు. కేవలం ఇద్దరు మాత్రమే వ్యతిరేకించారు. మిగిలిన సభ్యులు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. శ్రీలంకలో ఐదేళ్లు సర్వీసు పూర్తి చేసిన పార్లమెంట్ సభ్యులకు ప్రస్తుతం పెన్షన్ అందుతోంది. కొత్త చట్టం ఆమోదం పొందడంతో ఇప్పటికే అందుకుంటున్న వారితో పాటు, కొత్తగా అర్హత సాధించిన వారికీ పెన్షన్లు నిలిచిపోనున్నాయి. ఇప్పటికే మాజీ అధ్యక్షులకు ఇచ్చే ప్రయోజనాలను దిసనాయకే ప్రభుత్వం నిలిపివేసింది. ఇంటి అద్దె, అలవెన్సులు, పెన్షన్లు, రవాణా సౌకర్యాలను గతేడాది సెప్టెంబర్‌లో రద్దు చేసింది. పర్యాటకంపై ఆధారపడిన దేశమైన శ్రీలంకకు కరోనా, ఉగ్రవాద దాడుల కారణంగా విదేశీయుల రాక తగ్గింది. నాటి పాలకుల ఆర్థిక నిర్వహణ లోపం కారణంగా పరిస్థితి మరింత తీవ్రమైంది. 2022లో దివాళా తీసింది. దీంతో నాటి పాలకులపై ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. దేశంలో ఆహారం, ఔషధాలు, విద్యుత్, చమురుకు తీవ్ర సంక్షోభం ఏర్పడింది

. ప్రజల నుంచి ఆందోళనలు చెలరేగడంతో నాటి అధ్యక్షుడు గొటబాయ రాజపక్స తన పదవికి రాజీనామా చేశారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో మార్క్సిస్టు నేత దిసనాయకే విజయం సాధించి అధ్యక్ష పగ్గాలు చేపట్టారు. ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టడంలో భాగంగా ఎన్నికల వాగ్దానంలో ఒకటైన పెన్షన్ల రద్దుకు బిల్లు తీసుకొచ్చారు. దేశం క్లిష్టపరిస్థితులు ఎదుర్కొంటున్న వేళ చట్టసభ సభ్యులకు పెన్షన్లు పొందే నైతికత లేదంటూ ఈ బిల్లుపై చర్చ సందర్భంగా న్యాయ శాఖ మంత్రి హర్షణ నానాయక్కర పేర్కొన్నారు.

## ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ




నిర్మల్, ఫిబ్రవరి 18 : ఖానాపూర్ మున్సిపాలిటీలో చైర్మన్--వైస్ చైర్మన్ ఎన్నికలను మొన్న నిర్వహించాల్సి ఉండగా, కోరం లేకపోవడం వల్ల మంగళవారం రోజుకు వాయిదా పడిన నేపథ్యంలో, ఖానాపూర్ మున్సిపాలిటీ ప్రాంతంలో,శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా మంగళవారం రోజు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఖానాపూర్ మున్సిపాలిటీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గెలుపొందిన సభ్యుల ప్రమాణ స్వీకారాలు,మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పరోక్ష ఎన్నిక పూర్తి పారదర్శకంగా, ప్రశాంతంగా సాగేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలను సమగ్రంగా ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలియజేశారు.చట్టాన్ని ఎవరైనా ఉల్లంఘించినా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వెనువెంటనే పూర్తి చేయాలి

- జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్




నిర్మల్, ఫిబ్రవరి 18 ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.బుమంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మండలాల వారిగా పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇండ్లు మంజూరైన వారి మార్కౌట్ పూర్తి చేసి, పనులు ప్రారంభించేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిపై సమీక్షిస్తూ ఉండాలని తెలిపారు. నిర్మాణాలు మందగించిన ప్రాంతాల్లో లబ్ధిదారులతో మాట్లాడుతూ, నిర్మాణాలు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి రాజేశ్వర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు మ్యాపింగ్ నిర్వహణపై జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్




నిర్మల్, ఫిబ్రవరి 18: ఓటరు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఓటరు మ్యాపింగ్ నిర్వహణపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు.సమావేశం అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ఓటరు ప్రోజెని మ్యాపింగ్‌లో మరింత వేగవంతం చేయాలని సూచించారు.

2002 వివరాలతో ప్రస్తుత వివరాలను సరిపోల్చి మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓలు) తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రక్రియను అమలు చేయాలని, రోజువారీగా మ్యాపింగ్ వివరాలను సమర్పించాలని పేర్కొన్నారు. నిర్ణీత గడువులోగా ప్రోజెని మ్యాపింగ్ పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, తహసిల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా బ్రహ్మగుండేశ్వరుని రథోత్సవం

**శ్రీ బ్రహ్మగుండం క్షేత్రంలో అంగరంగ వైభవంగా శ్రీ కామేశ్వరీ దేవి సహిత శ్రీ బ్రహ్మగుండేశ్వరుని రథోత్సవం**

**కనుల పండుగగా అశేష జనవాహినితో బ్రహ్మగుండేశ్వర రథోత్సవం**

వెల్దుర్తి , ఫిబ్రవరి 18, (సీమకిరణం న్యూస్) : కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం సమీపంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బ్రహ్మగుండం నందు కామేశ్వరి సమేత బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా మూడోరోజు స్వామివారి రథోత్సవంను అశేష జనవాహిని తో ఆలయ కమిటీ మరియు గ్రామ ప్రజలు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉదయం ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించిన తదుపరి స్వామివారిని అలంకరించిన రథంపై ప్రతిష్టించి ఊరేగింపుగా కొనసాగించి శోభాయమానంగా అలంకరించిన రథాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో హర హర శంభో శంకర అనే నామస్మరణతో రథాన్ని లాగుతూ హర్షధ్వనాలు చేశారు. జిల్లా నలుమూలలతోపాటు పక్క జిల్లాల ప్రజలు వేలాదిగా తరలివచ్చి వారి సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులకు వెల్దుర్తి



నుండి బ్రహ్మగుండం వరకు దాతల సహకారంతో ఉచిత బస్సులను నిర్వహించారు. ఎటువంటి అవాంచిత సంఘటనలు జరగకుండా శాంతిభద్రతల పరిరక్షణ కోసం భారీ బందోబస్తుతో సిఐ యుగంధర్ మరియు ఎస్ఐ నరేష్, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొమ్మనా దశదరామిరెడ్డి మరియు ఎల్ ఈ జ్ఞానేశ్వర్ గౌడ్, బలరాం గౌడ్.




రమాకాంత్ రెడ్డి.సుధాకర్ గౌడ్.ఎల్లయ్య ఆచారి.మరియు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు బొమ్మనా రాజశేఖర్ రెడ్డి, హనుమం తరావు,ఈవో ఆంజనేయులు, సిఐ యుగంధర్, ఎస్సై ఎం నరేష్, పంచాయతీ సెక్రెటరీ కె. లక్ష్మీనాథ్, వైద్య సిబ్బంది, పంచాయతీ బోర్డ్ సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.

# చిన్న పత్రికలకు అక్రిడిటేషన్‌లో ఏర్పడిన సమస్యలు పరిష్కరించాలి

**నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (NARA)**



విజయవాడ, ఫిబ్రవరి 18, (సీమకిరణం న్యూస్) : రాష్ట్ర సమాచార & ప్రజా సంబంధాల శాఖ అమలు చేస్తున్న తాజా మీడియా అక్రిడిటేషన్ విధానాల్లో ఎంపానెల్‌మెంట్‌ను తప్పనిసరి అర్హతగా పరిగణించడం వల్ల చిన్న సర్కులేషన్ పత్రికలు, జిల్లా మరియు పట్టణ స్థాయి మీడియా సంస్థలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (NARA) పేర్కొంది.

గతంలో స్టేట్ హెడ్‌క్వార్టర్స్ అక్రిడిటేషన్‌తో అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా కవర్ చేసిన చిన్న పత్రికలు, కొత్త నిబంధనల కారణంగా ప్రస్తుతం అక్రిడిటేషన్‌కు దూరమవుతున్న పరిస్థితి ఏర్పడిందని సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సమాచారాన్ని ప్రజలకు చేరవేసే ప్రధాన మాధ్యమాలుగా చిన్న పత్రికలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, స్థానిక సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే ప్రజాస్వామ్య వేదికలుగా అవి కొనసాగుతున్నాయని తెలిపింది.

20--30 సంవత్సరాలుగా నిరంతర ప్రచురణతో విశ్వసనీయతను నిలబెట్టుకున్న పత్రికలు కఠిన ప్రమాణాల వల్ల మూతపడే ప్రమాదం ఉందని, ఇది మీడియా వ్యవస్థ బలహీనపడే పరిస్థితికి దారితీస్తుందని నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (NARA) అభిప్రాయపడింది.

జిల్లా స్థాయిలో అసమాన విధానాలు అమలు అవుతున్నాయి

ఏ-సంఘం దృష్టికి వచ్చిన అంశాల ప్రకారం---

- కొన్ని జిల్లాల్లో చిన్న పత్రికలకు 6--7 నెలల అటెండెన్స్, అధిక ఆధారాలు కోరుతుండగా, పెద్ద పత్రికలకు తక్కువ కాలం 3 నెలల క్లిప్పింగ్స్‌తోనే అనుమతులు ఇస్తున్నారు.

- సమర్పించిన పత్రికల హాజరు పూర్తి స్థాయిలో నమోదు కాకపోవడం వల్ల అక్రిడిటేషన్ అవకాశాలు కోల్పోతున్నారు.
- ప్రతి జిల్లాలో విడివిడిగా హాజరు ఆధారాలు కోరడం ప్రాయోగికంగా సాధ్యం కావడం లేదు.

- గతంలో అమలులో ఉన్న సరళమైన విధానాలకు భిన్నంగా ప్రస్తుతం సాంకేతిక మరియు పరిపాలనా అడ్డంకులు పెరిగాయి.

ఏ-ఎంపానెల్‌మెంట్‌ను అక్రిడిటేషన్‌కు అడ్డంకిగా మార్చకూడదు

ప్రభుత్వ ప్రకటనల కోసం ఎంపానెల్‌మెంట్ అవసరం ఉన్నప్పటికీ, అక్రిడిటేషన్‌కు అది తప్పనిసరి అర్హతగా పేర్కొన్న స్పష్టమైన చట్టపరమైన నిబంధన లేదని సంఘం తెలిపింది. అందువల్ల ఈ విధానాన్ని పునఃపరిశీలించాలని కోరింది.

ఏ-నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (NARA) ప్రధాన డిమాండ్లు

1. గతంలో స్టేట్ హెడ్‌క్వార్టర్స్ అక్రిడిటేషన్ కలిగిన చిన్న





NATIONAL ACTIVE REPORTERS ASSOCIATION (NARA)
नेशनल थाक्टिव रिपोर्टर्स असोसिथेशन (एन ए आर ए)
నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ ( ఎన్ ఎ ఆర్ ఎ)
Registered with Government of India

Bandi Surendra Babu
Founder & President
Maddineni Manasa
General Secretary

To,
Sri K. S. Viswanathan,
Director, Information & Public Relations Department,
Government of Andhra Pradesh,
Amaravati.

Subject: Request for Reconsideration of Empanelment Requirement Acting as a Barrier to Accreditation for Small Newspapers Previously Holding State Headquarters Accreditation – Reg..Req..,

Respected Sir,

We, on behalf of the National Active Reporters Association (NARA), sincerely appreciate the efforts being made by the State Information Department to make the media accreditation system more transparent and aligned with present-day realities.

However, the recent accreditation guidelines that treat empanelment as a mandatory eligibility criterion have created serious difficulties for many small newspapers and district/town-level media organizations that had earlier been granted State Headquarters Accreditation and have responsibly covered government programmes for several years.

We believe this is not merely a professional concern, but an issue that may weaken the role of grassroots media, which is an essential pillar of democracy.

Role of Small Newspapers in Society:

@ Small circulation newspapers:
@ Serve as primary communication platforms delivering government information to ru

పత్రికలను ప్రత్యేకంగా పునఃపరిశీలించాలి.

2. ఎంపానెల్‌మెంట్‌ను అక్రిడిటేషన్‌కు తప్పనిసరి అర్హతగా పరిగణించే విధానాన్ని నిలిపివేయాలి.
3. పత్రికల అనుభవం, నిరంతర ప్రచురణ, విశ్వసనీయతను ప్రమాణాలుగా తీసుకోవాలి.
4. చిన్న మరియు పెద్ద పత్రికలపై సమాన ప్రమాణాలు అమలు చేయాలి.
5. అటెండెన్స్ నమోదు వ్యవస్థను పారదర్శకంగా, డిజిటల్ విధానంలో అమలు చేయాలి.

6. పబ్లికేషన్ సెంటర్ హాజరును ప్రామాణికంగా పరిగణించి ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన అక్రిడిటేషన్లు ఇవ్వాలి.
7. ఈ మార్పు దశలో చిన్న పత్రికలకు ఒకసారి సడలింపు కల్పించి మూడు నెలల పత్రికలను ఒకేసారి సమర్పించే అవకాశం ఇవ్వాలి.

8. రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు కనీసం రెండు అక్రిడిటేషన్లు చిన్న పత్రికలకు కేటాయించాలి.

9. తదుపరి నోటిఫికేషన్ నుంచి ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాలను కఠినంగా అమలు చేయవచ్చని సంఘం అంగీకరిస్తోంది.

ఏ-"మానవతా దృక్పథంతో ఒకసారి వెసులుబాటు అవసరం"

ప్రస్తుతం ఉన్న కఠిన నిబంధనలు చిన్న పత్రికలను ఆర్థికంగా, పరిపాలనా పరంగా నిలదొక్కుకోలేని పరిస్థితిలోకి నెడుతున్నాయని, గత విధానానికి అనుగుణంగా ఈ ఒక్కసారి మార్గదశక సడలింపులు ఇవ్వడం న్యాయం మాత్రమే కాకుండా మీడియా వ్యవస్థపై ప్రభుత్వ విశ్వాసాన్ని బలపరుస్తుందని నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్(NARA) పేర్కొంది.

ఈ అంశంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తగిన మార్గదర్శకాలు జారీ చేస్తుందని సంఘం ఆశాభావం వ్యక్తం చేసింది.
--- నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (NARA)

# మేకలపై చిరుత దాడి

అనంతపురం,ఫిబ్రవరి 18గుడిబండ మండలంలోని చిగతుర్పి గ్రామంలో లింగప్పకు చెందిన రెండు మేకలు చిరుతదాడిలో మృతిచెందాయి. బాధితుడు లింగప్ప ఇంటివద్ద కట్టేసిన మేకలపై ఆదివారం రాత్రి చిరుత దాడి చేసి చంపింది. దీంతో రూ.20వేలు నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. ఫారెస్ట్ అధికారులు గ్రామానికి చేరుకుని మేకల కళేబరాలను పరిశీలించారు. అనంతరం పశువైద్యాధికారులతో పోస్ట్‌మార్టం నిర్వహించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రత్యూష కేసులో సిద్ధార్థరెడ్డికి చుక్కెదురు

**నాలుగు వారాల్లో లొంగిపోవాలని సుప్రీం ఆదేశం**




న్యూఢిల్లీ,ఫిబ్రవరి 18 సినీ నటి ప్రత్యూష మృతి కేసులో నిందితుడు సిద్ధార్థ రెడ్డికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. నాలుగు వారాల్లో పోలీసుల ఎదుట లొంగిపోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు విధించిన రెండేళ్ల శిక్షను సుప్రీం ధర్మాసనం సమర్థించింది. పోస్టుమార్టంను అన్‌ప్రొఫెషనల్‌గా నిర్వహించారని ఉన్నతన్యాయస్థానం వ్యాఖ్యానించింది. కాగా, 2002 ఫిబ్రవరి 23న నటి ప్రత్యూష, ఆమె ప్రియుడు సిద్ధార్థ రెడ్డి కలిసి పురుగుల మందు కలిపిన కూల్ డ్రింక్ తాగడం తీవ్ర కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ప్రత్యూష మరుసటి రోజు మరణించగా.. సిద్ధార్థ రెడ్డి చికిత్స తర్వాత కోలుకున్నాడు. ఇది ఆత్మహత్యాయత్నమా లేక ఆత్మహత్యకు ప్రేరేపించడమా అనే దానిపై వివాదం చెలరేగింది. ఇది హత్యే అని ప్రత్యూష తల్లి సరోజినీ దేవి ఆరోపించారు. సీబీఐ దర్యాప్తు తర్వాత సిద్ధార్థ రెడ్డిపై సెక్షన్ 306 కింద కేసు నమోదు అయ్యింది. ఈ క్రమంలో 2004లో సిద్ధార్థ రెడ్డికి సెషన్స్ కోర్టు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. 2011లో హైకోర్టు.. ఈ శిక్షను రెండేళ్లకు తగ్గించి, రూ.50,000 జరిమానా విధించింది. ఈ తీర్పుపై సిద్ధార్థ రెడ్డి, ప్రత్యూష తల్లి ఇద్దరూ 2012లో సుప్రీం కోర్టులో అప్పీల్ చేశారు. హైకోర్టు విధించిన జైలుశిక్షను సవాలు చేస్తూ నిందితుడు సిద్ధార్థరెడ్డి, అతడికి శిక్ష పెంచాలంటూ నటి ప్రత్యూష తల్లి సరోజిని సుప్రీం కోర్టును ఆశ్రయించారు. 2025 నవంబర్‌లో వాదనలు విన్న సుప్రీంకోర్టు.. తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టు తుది తీర్పు ఇచ్చింది. సిద్ధార్థ రెడ్డి పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీం ధర్మాసనం.. హైకోర్టు శిక్షను సమర్థించింది.


# జగన్ అక్రమాస్తుల కేసు

**ఐఏఎస్ శ్రీలక్ష్మికి దక్కని ఊరట**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 18 వైసిపి అధినేత వైఎస్.జగన్ అక్రమస్తుల కేసులో ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. జగన్ అక్రమాస్తుల కేసులో తన పేరును తొలగించాలని కోర్టులో దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. హైకోర్టు తీర్పును సమర్థిస్తూ సుప్రీం కోర్టు ఈ పిటిషన్ రిజెక్ట్ చేసింది.

ఓబులాపురం గనుల కేసులో నిబంధనలకు అనుగుణంగా వెళ్లానని ఐఏఎస్ శ్రీలక్ష్మి సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. అయితే శ్రీలక్ష్మి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడ్డారని, ఆమె మరిది భారీగా అక్రమాస్తులు సంపాదించారని ధర్మాసనానికి సిబిఐ వెల్లడించింది. ఆమె లంచం కూడా డిమాండ్ చేసినట్టు సాక్ష్యాలు వాంగ్మూలం ఇచ్చారని సుప్రీం ధర్మాసనానికి సిబిఐ అధికారులు తెలిపారు. విచారణ అనంతరం శ్రీలక్ష్మి దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 18 వివాహాది శుభకార్యాల సీజన్ మొదలైన వేళ బంగారం ధరలు స్వల్పంగా దిగొస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో చోటుచేసుకున్న పరిణామాల ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు వరుసగా రెండో రోజు కూడా తగ్గుముఖం పట్టాయి. మంగళవారం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల మేలిమి బంగారం 10 గ్రాముల ధరపై ఏకంగా రూ.1,530 తగ్గి రూ.1,54,910 వద్ద కొనసాగుతోంది. గడచిన రెండు రోజుల్లో రూ.2,840 మేర ధర తగ్గడం విశేషం. ఇక అభరణాల తయారీలో వినియోగించే 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధరపై రూ.1,400 తగ్గి రూ.1,42,000కు చేరింది. బంగారంతో పాటే వెండి ధర కూడా భారీగా పతనమై కేజీ ధర రూ.2,65,000 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు 5 వేల డాలర్ల మార్కు నుంచి 4,930 డాలర్ల స్థాయికి పడిపోవడంతో దేశీయంగా కూడా ధరలు దిగొచ్చాయి. దానికి తోడు డాలర్ విలువలో మార్పులు కూడా బులియన్ మార్కెట్‌పై ప్రభావం చూపాయి.

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
సీమకిరణం
RNI APTEL / 2018/76380
SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక



## కామ భాస్కరావు గారి బౌతిక కాయనికి పూలమాలలు నివాళి అర్పించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు



కంచికచర్ల ఫిబ్రవరి 17
వీరులపాడు మండలం అల్లూరు గ్రామం లో పార్టీ కార్యకర్త కామ భాస్కరావు అకాల మరణానికి చింతిస్తూ ఆయన బౌతిక కాయనికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

## గవిడి వెంకటేశ్వరావు బౌతిక కాయనికి నివాళిఅర్పించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు




చందర్లపాడు ఫిబ్రవరి 18:చందర్లపాడు మండలం పొక్కునూరు గ్రామం లో పార్టీ కార్యకర్త గవిడి వెంకటేశ్వరావు అకాల మరణానికి చింతిస్తూ ఆయన బౌతిక కాయనికి మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పార్టీ నాయకులతో కలసి పూలమాల లు వేసి నివాళి అర్పించారు.
అనంతరం వారి కుటుంబ సభ్యలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు

## కోదాడలో కర్ల రాజేష్ కుటుంబంని పరామర్శించిన జాతీయ ఎస్సీ కమిషన్..



కోదాడ పట్టణంలో ఇటీవల పోలీసుల చిత్రహింసల వల్ల ప్రాణాలు కోల్పోయిన దళిత బిడ్డ కర్ల రాజేష్ కుటుంబాన్ని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ పరామర్శించారు.వారికి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి శ్రేణులు స్వాగతం పలికారు శ్రేణులు స్వాగతం పలికారు.వడ్డేపల్లి రాంచందర్ వెంట ఏ డి జి పి చౌహాన్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్పీ మరియు ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు. కర్ల రాజేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం కమిషన్ విచారణ చేపట్టింది.ఎస్సీ కమిషన్ ముందు ' పద్మశ్రీ ' మంద కృష్ణ మాదిగ కర్ల రాజేష్ లాకప్ డెత్ కు సంబంధించిన అన్ని విషయాలు వివరించారు. పోలిసు అధికారుల నిర్లక్ష్యం , మరియు కేసును పక్కదారి పట్టించడానికి జరుగుతున్న కుట్రలు, అలాగే జాతీయ ఎస్సీ కమిషన్ ఆదేశాలను తుంగలోకి తొక్కడం మొదలగు విషయాల మీద అధికారుల సమక్షంలోనే కమిషన్ కు వివరించారు.ఈ సందర్భంగా కర్ల రాజేష్ లాకప్ డెత్ జరిగి ఇన్ని రోజులుగా అవుతున్నా చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం చేసినందుకు పోలీసు అధికారుల మీద రాంచందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.వారం రోజుల్లో ఎస్ఐ సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయాలని, పది రోజుల్లో రీ పోస్టుమార్టం మార్టం నిర్వహించాలని, పది రోజుల్లో ఉద్యోగం ఇవ్వాలని, అలాగే డబుల్ బెడ్ రూం ఇల్లు, మరియు మూడు ఎకరాల భూమి త్వరగా ఇవ్వాలని , అలాగే వెంటనే చార్జిషీట్ దాఖలు చేయాలని అధికారులను ఆదేశించారు.జాతీయ ఎస్సీ కమిషన్ ఆదేశాలను అమలు చేయకపోతే
సెక్షన్ 4 కింద పోలీసు ఉన్నతాధికారుల మీద తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కర్ల రాజేష్ లాకప్ డెత్ కేసులో న్యాయం కోసం " మంద కృష్ణ మాదిగ " రాజీలేకుండా పోరాటం నడుపుతున్నారు. ఈ క్రమంలో రాజ్యాంగబద్ధంగా ఉన్న అన్ని వ్యవస్థలను కదిలిస్తున్నారు.అందులో భాగంగానే నేడు జాతీయ ఎస్సీ కమిషన్ ను కర్ల రాజేష్ ఇంటికి రప్పించారు.మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి.

## ఘనంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం...




ఎన్టీఆర్ జిల్లా... పెనుగంచిప్రోలు...
జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ వారి ఆదేశాల ప్రకారం వారు ఇచ్చిన ఆల్బెండోజోల్ టాబ్లెట్ లు అంగన్వాడి కేంద్రంలో పంపిణీ చేసిన మండల వైద్యశాఖ అధికారి నాగరాణి, నులి పురుగుల రహిత సమాజాన్ని నిర్మించి,మన పిల్లల భవిష్యత్తును ఆరోగ్యంగా ప్రశాంతంగా ఉండే విధంగా చేద్దామని డాక్టర్ పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లు సువార్చాలా,రాజ్యలక్ష్మి, అంగన్వాడి హెల్పర్స్ తిరుపతమ్మ,కుమారి మరియు ఆశ వర్కర్స్ పాల్గున్నారు.

## నందిగామ పి.ఏ.సి యస్ సొసైటీ చైర్మన్ గా కొట్టె హరికృష్ణ (బద్రి)లి



నందిగామ ఫిబ్రవరి 18:భారతదే శానికి శక్తివంతమైన నాయకత్వం అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ , రాష్ట్ర అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , యువశక్తికి ప్రేరణ అయిన నా దైవసమానులు జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక ధన్యవాదాలు.నాకు ఈ అవకాశం ఇచ్చిన ప్రభుత్వ విప్ మరి యు నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు నా హృదయ పూర్వక కృతజ్ఞతలు, ధన్యవ -దాలు.ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయ భానుకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు,ధన్యవాదాలు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యులు ఉ నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్ళపల్లి రమాదేవికి హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మార్కెట్ కమిటీ చైర్మన్ ల సంఘం ఉపాధ్యక్షులు కోగంటి సత్యనారాయణ (బాబు) కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు.నాకు ఈ అవకాశం కల్పించడానికి సహకరించిన జనసైనికులకు,ఎన్డీఏ కూటమి నేతలకు, టీడీపీ నాయకులకు,బీజేపీ నాయకులకు, జనసేన పార్టీ నాయకులకు,వీర మహిళలకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.మీ అందరి ఆశీర్వాదాలతో నందిగామ అభివృద్ధి కొరకు , రైతు సోదరులకోసం నిబద్ధతతో పనిచేస్తానని , అలాగే ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని తెలియజేస్తూ....

## వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో బి.ఎస్.పి నూతన ఇంచార్జ్‌గా బరిగల హరీష్, అధ్యక్షులుగా పోలేపాక శ్రీధర్ నియామకం



బహుజన సమాజ్ పార్టీ (బి.ఎస్.పి) వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గానికి నూతన ఇంచార్జ్‌గా శ్రీ బరిగల హరీష్, అధ్యక్షులుగా శ్రీ పోలేపాక శ్రీధర్ నియమించబడ్డారు.ఈ నియామక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా ఇన్చార్జ్ శ్రీ జన్ను అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ నాగరాజు మాట్లాడుతూ, పార్టీ బలోపేతం మరియు సంస్థాగత విస్తరణ దృష్ట్యా ఈ నియామకాలు చేపట్టినట్లు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, లక్ష్యాలను గ్రామస్థాయికి తీసుకెళ్లి, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ బి.ఎస్.పి మరింత బలపడేలా కృషి చేయాలని సూచించారు.అదేవిధంగా, వరంగల్ తూర్పు నియోజకవర్గ జనరల్ సెక్రటరీగా శ్రీ సయ్యద్ సాదిక్‌ను 17 ఫిబ్రవరి 2026 నాటికి అధికారికంగా నియమించడమైనది. తూర్పు నియోజకవర్గ పరిధిలో పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి, పార్టీ అభివృద్ధి, క్రమశిక్షణ మరియు కార్యకర్తల సమన్వయం కోసం కృషి చేయవలసిందిగా ఆదేశించారు. పార్టీ సిద్ధాంతాలు, లక్ష్యాలను ప్రజల్లో విస్తరించేందుకు చురుకుగా పనిచేయాలని పేర్కొన్నారు. వారి సేవలు పార్టీకి మరింత బలాన్ని చేకూరుస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు ఉపాధ్యక్షులు శ్రీ సయ్యద్ సాదిక్ మరియు ఇతర బి.ఎస్.పి నాయకులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ తో పేదలకు ఆర్థిక భరోసా

<u>ఎల్.ఓ.సీలను అందజేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు</u>



అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు నాణ్యమైన వైద్య సేవల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సాయాన్ని అందజేస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.ఇటీవల అనారోగ్యానికి గురైన పలువురికి మెరుగైన వైద్యసేవల నిమిత్తం సీఎం.ఆర్.ఎఫ్ నుంచి లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి)లు తాజాగా 12 మందికి మొత్తం రూ.23,07,467లు మంజూరయ్యాయి. వీటిని విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మంగళవారం అందజేశారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

మైలవరం నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ.13 కోట్లకు పైగా సీఎం.ఆర్.ఎఫ్ నుంచి ఆర్థికసాయాన్ని పేదలకు మంజూరు చేసినట్లు వెల్లడించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), స్థానిక కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సొమ్మును లూటీచేసిన పంచాయతీ సెక్రటరీ



గంపలగూడెం ఫిబ్రవరి 18:
జై భీమ్ వాయిస్ ప్రతినిధి: ఊటుకూరులో గతంలో పని చేసిన ఫార్మర్ పంచాయతీ సెక్రటరీ ఐ.నాగ మణి రూ.12.50 లక్షలు లూటీ చేసిన వైనంప్రస్తుతం ఏ.కొండూరు(మ) చీమలపా డులో పంచాయతీ సెక్రటరీ గా పనిచేస్తున్న నాగమణిని సస్పెండ్ చేసిన అధికారులుఆమె ఇప్పటివరకు ఎన్ని పంచాయితీల్లో చేసి ఎన్ని అక్రమాలకు పాల్పడిందో ఆరా తీస్తున్న అధికారులు ఆమె గతంలో నెమలి,మేడూరు ,సత్యాలపాడు, అమ్మిరెడ్డిగూడెం, చింతలనర్వలో పంచాయతీ సెక్రెటరీగా చేసింది ఆ పంచాయతీల్లో కూడా అభియోగాలు ఉన్న నేపథ్యంలో త్వరలో విచారణ చేపట్టనున్న అధికారులు

## నగరాభివృద్ధిలో ముస్లింల పాత్ర మరువలేనిది




:విజయవాడ ఫిబ్రవరి 18ముస్లిం పేద మహిళలను ఆదుకునేందుకు సహకారం అందిస్తాను
రంజాన్ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడి
400 మంది పేదలకు రూ.2,500 విలువ గల రేషన్ కిట్స్ పంపిణీ
విజయవాడ : రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా మర్కజ్ ఇమామ్ ఇబ్నే బాజ్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సోసైటీ అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ మొహమ్మద్ ఆధ్వర్యంలో మంగళవారం పంజా సెంటర్ వద్ద గల షా జహర్ ముసాఫిర్ ఖానాలో పేద ముస్లిం మహిళలకు రేషన్ కిట్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ కేశినేని శివనాథ్ హాజరై ముస్లిం మహిళలకు రేషన్ కిట్స్ పంపిణీ చేశారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ ఫతావుల్లా పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో 400 మంది ముస్లిం పేదలకు రూ.2,500 విలువ గల రేషన్ కిట్స్ పంపిణీ చేయటం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ సోసైటీ చేస్తున్న సేవలను కొనియాడారు. మర్కజ్ ఇమామ్ ఇబ్నే బాజ్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సోసైటీకి తన పూర్తి సహకారం వుంటుందని , ఇటువంటి సోసైటీలు దేశ అభివృద్ధికి దోహదపడతాయన్నారు. రంజాన్ మాసం బుధవారం నుంచి ప్రారంభం కానున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరలంతా రంజాన్ మాసంలో దేశ అభివృద్ధి కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం ప్రార్ధనలు చేయాలని ఆకాంక్షించారు.ఆటోమొబైల్ రంగంలో ముస్లిం సోదరుల పాత్ర ఎంతో వుందని, నగరాభివృద్ధిలో వారి పాత్ర మరువలేనిదన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం మైనార్టీలకు అండగా వుంటుందని స్పష్టం చేశారు. అలాగే ముస్లిం పేద మహిళలు స్వయం ఉపాధి రంగంలో రాణించే విధంగా తోడ్పాడు అందించాలని మర్కజ్ ఇమామ్ ఇబ్నే బాజ్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సోసైటీ నిర్వాహకులకు ఎంపీ కేశినేని శివనాథ్ సూచించారు. గత ఏడాది కాలం నుంచి మహిళలకు హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి లో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేశినేని ఫౌండేషన్ ద్వారా ఇప్పిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి సహాయ సహకారాలు అందిస్తానని సోసైటీ నిర్వాహకులకు తెలిపారు. ముస్లిం సమాజ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు..ఈ కార్యక్రమంలో మర్కజ్ మజీద్ ఇమామ్ మౌలానా అబూ హోరేరా మదని, తెలుగు ప్రసంగికులు మౌలానా రబ్బాని, హనీఫ్ లతో పాటు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## డ్రగ్స్ ఆనవాళ్లు కనిపిస్తే కాల్ 1972..




- 29 అంశాలతో డ్రగ్స్‌పై దండయాత్ర
- విజయవంతంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు
- డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి సమష్టిగా కృషిచేద్దాం
- బాధితులకు పునరావాసం, నైపుణ్య శిక్షణపైనా ప్రత్యేక దృష్టి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖరబాబు

## రాష్ట్రంలో ఘోరం.. బాలిక దారుణ హత్య




అన్నమయ్య జిల్లా.ఫిబ్రవరి 18 ఆంధ్ర ప్రదేశ్ అన్నమయ్య(ఙ) మదనపల్లెలో కులవర్ధన్ అనే వ్యక్తి పదేళ్ల బాలికను చంపి మృతదేహాన్ని డ్రమ్ముల్లో పెట్టినట్లు పోలీసులు గుర్తించారు. ఆమెపై అత్యాచారం కూడా చేసినట్లు అనుమానిస్తున్నారు. పోస్టుమార్టం తర్వాత పూర్తి వివరాలు తెలియనున్నాయి. గతంలోనూ అతడు పలువురు మహిళలతో అసభ్యంగా ప్రవర్తించినట్లు తెలుస్తోంది. అటు నిందితుడిని తమకు అప్పగించాలని, లేదంటే ఎన్‌కౌంటర్ చేయాలని స్థానికులు ఆందోళనకు దిగా

సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక





## సీఈఓ, మెంటార్, భాగస్వామిగా గంభీర్‌కు ఆఫర్

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు ఐపీఎల్ ఫ్రాంచైజీ రాజస్థాన్ రాయల్స్ నుంచి అనూహ్యమైన ఆఫర్ వచ్చినట్లు సమాచారం. ఒక నివేదిక ప్రకారం.. రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం గంభీర్‌ను తమ జట్టుకు సీఈఓగా, మెంటార్‌గా, అలాగే భాగస్వామిగా నియమించుకోవాలని యోచిస్తోంది. ప్రస్తుతం భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న గంభీర్, ఈ ఆఫర్ పట్ల సానుకూలంగా స్పందించే అవకాశం చాలా తక్కువ. 2008 ఐపీఎల్ ఛాంపియన్ అయిన రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యంలో త్వరలో కీలక మార్పులు జరగనుండగా, కొత్తగా చేరబోయే వాటాదారుల్లో ఒకరు గంభీర్‌కు ఫ్రాంచైజీలో 2 నుంచి 3 శాతం ఈక్విటీ వాటా ఇవ్వడానికి ముందుకొచ్చారు. కోల్‌కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్ల విజయాల్లో గంభీర్ పోషించిన కీలక పాత్రే ఈ భారీ ఆఫర్‌కు కారణమని తెలుస్తోంది. అయితే నిబంధనల రీత్యా ఇది సాధ్యపడకపోవచ్చు. గతంలో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు కెప్టెన్‌గా రెండు సార్లు టైటిల్ అందించిన గంభీర్, మెంటార్‌గానూ మరో టైటిల్ గెలుచుకోవడంలో ప్రధాన భూమిక పోషించారు. లక్నో సూపర్ జెయింట్స్ తరపున రెండు సీజన్ల పాటు మెంటార్‌గా పనిచేసి, ఆ జట్టును ప్లేఆఫ్స్ వరకు తీసుకెళ్లారు. ఐపీఎల్‌లో ఆయనకు ఉన్న అపార అనుభవం, విజయాల రికార్డును దృష్టిలో ఉంచుకుని రాజస్థాన్ రాయల్స్ కొత్త యాజమాన్యం ఈ ప్రతిపాదన తెచ్చింది. వాటాతో పాటు అత్యున్నత పదవులు కట్టబెట్టేందుకు వారు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. అయితే, గంభీర్ ఈ ఆఫర్‌ను స్వీకరించడానికి బీసీసీఐ నిబంధనలు అడ్డంకిగా మారాయి. లోధా కమిటీ సిఫార్సుల ఆధారంగా సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు ప్రకారం, భారత జాతీయ జట్టుతో ఒప్పందంలో ఉన్న ఏ వ్యక్తి కూడా ఐపీఎల్ ఫ్రాంచైజీలో పదవులు చేపట్టకూడదు. ఇది 'కాన్ఫ్లిక్ట్ ఆఫ్ ఇంట్రెస్ట్' (పరస్పర విరుద్ధ ప్రయోజనాలు) పరిధిలోకి వస్తుంది. ఒకవేళ గంభీర్ రాజస్థాన్ రాయల్స్ ఆఫర్‌కు అంగీకరిస్తే, తప్పనిసరిగా భారత ప్రధాన కోచ్ పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. అయితే, గంభీర్ ఈ ఆఫర్‌ను స్వీకరించడానికి బీసీసీఐ నిబంధనలు అడ్డంకిగా మారాయి.

## స్మృతి మంధానకు మరో అవార్డు

**టీమ్‌ఇండియా మహిళా స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన ప్రతిష్ఠాత్మక**

అవార్డును దక్కించుకున్నారు. 2025 ఏడాదికి గానూ ప్రతిష్ఠాత్మక బీబీసీ 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డును స్మృతి సొంతం చేసుకున్నారు. గతేడాది (2025) టీమ్‌ఇండియా ఐసీసీ వరల్డ్ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించడంతో పాటు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)ను రెండోసారి ఒమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఛాంపియన్‌గా నిలబెట్టినందుకు ఆమెకు ఈ అవార్డు దక్కింది. 2025లో జరిగిన ఐసీసీ ఒమెన్ వరల్డ్‌కప్‌లో టీమ్‌ఇండియాకు స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా వ్యవహరించారు. ఈ టోర్నీలో 434 పరుగులు సాధించి భారత్ విశ్వవిజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించారు. అలాగే డబ్ల్యూపీఎల్ ఫ్రాంచైజీ అయిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు కెప్టెన్‌గా వ్యవహరించారు. ఈ క్రమంలో ఆర్సీబీ జట్టుకు వరుసగా రెండోసారి డబ్ల్యూపీఎల్ ట్రోఫీని అందించారు. దీంతో తన



నాయకత్వ పటిమను మరోసారి నిరూపించుకున్నారు. అయితే తీవ్రమైన పోటీని ఎదుర్కొని 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డును స్మృతి మంధాన దక్కించుకున్నారు. టీమ్‌ఇండియా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, చెస్ సంచలనం దివ్యా దేశ్‌ముఖ్, షూటర్ సురుచి సింగ్, అథ్లెట్ జ్యోతి యర్రాజీ ఈ అవార్డు కోసం పోటీపడ్డారు. అయితే ఆఖరికి 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' ఆవార్డు స్మృతి మంధానాకే వరించింది. అయితే తనకు వచ్చిన అవార్డుపై మహిళా క్రికెటర్ స్మృతి మంధాన స్పందించింది. తనకు 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' ఆవార్డు ఇచ్చినందుకు బీబీసీకి ధన్యవాదాలు తెలిపింది. 2025 మహిళా క్రికెట్‌కు చాలా ప్రత్యేకమైన సంవత్సరమని పేర్కొంది. ముఖ్యంగా వరల్డ్ కప్ గెలవడంలో తన వంతు సహకారం అందించినందుకు చాలా సంతోషంగా ఉందని స్పష్టం చేసింది. బీబీసీ 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డుల విజేతలను ప్రకటించింది. టెన్నిస్ లెజెండ్ లియాండర్ పేస్, పారాలిపింక్ స్టార్ దీపా మాలిక్, లాంగ్ జంప్ ఐకాన్ అంజు బాబీ జార్జ్‌లతో కూడిన గ్రాండ్ జ్యూరీ ఈ అవార్డు విజేతలను ఎంపిక చేసింది.

## చేతికి కట్టు కట్టుకొని షమీ 8 వికెట్లు!

**టీమిండియా సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ పట్టు వీడటం లేదు.**

టీమిండియా మేనేజ్‌మెంట్ పట్టించుకోకున్నా.. గాయాలు వేధిస్తున్నా.. బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్స్ నుంచి తొలగించినా ఈ బెంగాల్ పేసర్ వెనుకడుగు వేయడం లేదు. మెరుగైన ప్రదర్శన కనబరుస్తూ సెలెక్టర్లు, టీమిండియా మేనేజ్‌మెంట్‌కు ప్రశ్నలు సంధిస్తున్నాడు. తనలో ఇంకా ఆడే సత్తా ఉందని ఆటతోనే బదులిస్తున్నాడు. ప్రతిష్ఠాత్మక దేశవాళీ వన్డే టోర్నీ రంజీ ట్రోఫీ 2025-26లో భాగంగా జమ్మూ కశ్మీర్‌తో జరుగుతున్న సెమీఫైనల్లో బెంగాల్ తరఫున బరిలోకి దిగిన షమీ.. 8 వికెట్లతో సత్తా చాటాడు. చేతికి గాయమైనా.. కట్టు కట్టుకొని మరి ఈ మ్యాచ్ బరిలోకి దిగాడు. కోల్‌కతాలోని కల్యాణి క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో షమీ కెరీర్ బెస్ట్ ప్రదర్శన కనబర్చాడు. 22.1 ఓవర్లు బౌలింగ్ చేసిన 35 ఏళ్ల షమీ 90 పరుగులు మాత్రమే ఇచ్చి 8 వికెట్లు తీసాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఒకే ఇన్నింగ్స్‌లో షమీ 8 వికెట్లు తీయడం ఇదే తొలిసారి. ఇప్పటి వరకు 97 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన షమీకి 7/79 అత్యుత్తమ రికార్డ్. 2012-13 రంజీ ట్రోఫీలో ఈ ఫీట్ సాధించాడు.

ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 7 ప్లస్ వికెట్లు తీయడం కూడా ఇదే రెండో సారి. మహమ్మద్ షమీ అద్భుత ప్రదర్శనతో ఈ మ్యాచ్‌లో బెంగాల్ తొలి ఇన్నింగ్స్‌లో 26 పరుగుల ఆధిక్యాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బెంగాల్ 328 పరుగులకు ఆలౌటైంది. అనంతరం జమ్మూ కశ్మీర్ 302 పరుగులకు కుప్పకూలింది. షమీ ఒక్కడే 8 వికెట్లు తీయగా.. ముఖేష్ కుమార్ 2 వికెట్లు పడగొట్టాడు. అయితే బెంగాల్ రెండో ఇన్నింగ్స్‌లో అనూహ్యంగా 99 పరుగులకే ఆలౌటైంది. దాంతో జమ్మూ కశ్మీర్ ముందు 126 పరుగుల స్వల్ప లక్ష్యం నమోదైంది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి జమ్మూ కశ్మీర్ 43/2తో నిలిచింది. ఆఖరి రోజు ఆటలో షమీ చెలరేగితేనే బెంగాల్ గెలవనుంది.



## ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యం విషమం..



పాకిస్థాన్ మాజీ ప్రధాని, క్రికెట్ లెజెండ్ ఇమ్రాన్ ఖాన్ కోసం యావత్ క్రికెట్ ప్రపంచం కదిలి వచ్చింది. జైలులో ఉన్న ఆయనకు సరైన వైద్య చికిత్స అందించాలని కోరుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ దిగ్గజాలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు క్రికెట్ దిగ్గజాలంతా కలిసి ఓ ఉమ్మడి లేఖను విడుదల చేశారు. ముఖ్యంగా జైలులో ఉన్న ఇమ్రాన్ ఖాన్ చూపు కోల్పోయారనే వార్తలు క్రికెట్ ప్రపంచాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి.

ఇమ్రాన్ ఖాన్‌కు సరైన వైద్య చికిత్స అందచేయాలని విజ్ఞప్తి చేసిన దిగ్గజ క్రికెటర్లలో భారత దిగ్గజాలు సునీల్ గవాస్కర్, కపిల్ దేవ్ కూడా ఉన్నారు. పాకిస్థాన్‌తో సరిహద్దు సమస్యలు ఉన్నప్పటికీ, ఇరు దేశాల మధ్య రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగుతున్నా.

. దిగ్గజ క్రికెటర్లు క్రీడా స్ఫూర్తి కనబర్చారు. 1983 ప్రపంచకప్ విజేత కపిల్ దేవ్, లెజెండరీ ఓపెనర్ గవాస్కర్ ఇద్దరూ ఇమ్రాన్ ఖాన్ హక్కులను కాపాడాలని పాకిస్థాన్ ప్రభుత్వాన్ని కోరారు. ఫిబ్రవరి 17న విడుదల చేసిన ఈ అధికారిక లేఖలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న మాజీ కెప్టెన్లు సంతకాలు చేశారు.




## టీ20 ప్రపంచ కప్ చరిత్రలో ఫాస్టెస్ట్ సెంచరీలు

టీ20 ప్రపంచ కప్ 2026లో తొలి సెంచరీ శ్రీలంక ఓపెనర్ పాతుమ్ నిస్సాంక చేశాడు. ఆస్ట్రేలియాతో సోమవారం రాత్రి జరిగిన మ్యాచ్ లో నిస్సాంక కేవలం 52 బంతుల్లోనే 100 పరుగులు చేసి తన జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు. ఈ బలమైన ఇన్నింగ్స్ లో 10 ఫోర్లు, 5 సిక్సర్లు ఉన్నాయి. ఈ ఇన్నింగ్స్ వల్ల శ్రీలంక 18 ఓవర్లలోనే 182 పరుగుల భారీ లక్ష్యాన్ని సాధించింది. నిస్సాంక ఇన్నింగ్స్ టీ20 ప్రపంచ కప్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీలలో ఒకటిగా నిలిచింది. ఇంతకు ముందు కూడా టీ20 ప్రపంచ కప్‌లో చాలా మంది బ్యాట్స్ మెన్ తుఫాను ఇన్నింగ్స్ ఆడుతూ సెంచరీలు సాధించి తమ జట్లకు విజయాలు అందించారు. అత్యంత వేగంగా సెంచరీ సాధించిన రికార్డు వెస్టిండీస్ బ్యాట్స్ మన్ క్రిస్ గేల్ పేరిట ఉంది. అతనడు 2016 లో ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఇంగ్లాండ్ తో జరిగిన మ్యాచ్ లో కేవలం 47 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. గేల్ ఆ మ్యాచ్ లో 48 బంతుల్లో 100 పరుగులు చేశాడు. ఇందులో 5 ఫోర్లు, 11 సిక్సర్లు ఉన్నాయి. 2007లో జరిగిన మొదటి క్రిస్ గేల్ దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్ లో 50 బంతుల్లో సెంచరీ చేశాడు. గేల్ ఆ మ్యాచ్ లో 117 పరుగులు చేసి ు20 ప్రపంచ కప్ చరిత్రలో తొలి సెంచరీ సాధించిన బ్యాట్స్ మన్ గా నిలిచాడు. న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ బ్రెండన్ మెక్కల్లమ్ 2012లో జరిగిన ు20 ప్రపంచ కప్ లో బంగ్లాదేశ్ తో జరిగిన మ్యాచులో 51 బంతుల్లో సెంచరీ సాధించాడు.

ఆ మ్యాచ్ లో 123 రన్స్ చేసి కివీస్ జట్టు విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. పాకిస్తాన్ కు చెందిన బ్యాటర్ అహ్మద్ షెహజాద్ 2014 లో బంగ్లాదేశ్ తో జరిగిన మ్యాచ్ లో 58 బంతుల్లో సెంచరీ చేశాడు. ఆ తర్వాత దక్షిణాఫ్రికాకు చెందిన బ్యాట్స్ మన్ రోలీ రూసో కూడా బంగ్లాదేశ్ తో జరిగిన మ్యాచ్ లో 59 బంతుల్లో సెంచరీ సాధించాడు. భారత మాజీ బ్యాటర్ సురేష్ రైనా 2010 లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్ లో 59 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు.

## వరల్డ్ కప్ నుంచి ఆస్ట్రేలియా అవుట్!

### వర్షం కారణంగా రద్దైన జింబాబ్వే-ఐర్లాండ్ మ్యాచ్ - సూపర్ 8కి అర్హత సాధించిన జింబాబ్వే

టీ0 ప్రపంచ కప్ 2026లో ఆస్ట్రేలియాకు వర్షం పెద్ద దెబ్బ కొట్టింది. కంటిన్యూగా వర్షం పడుతున్నందున జింబాబ్వే-ఐర్లాండ్ మ్యాచ్ టాస్ లేకుండానే రద్దయింది. దీంతో జింబాబ్వేకు రెండు పాయింట్స్ లభించాయి. ఈ పాయింట్లతో ఆ జట్టు సూపర్ 8కి అర్హత సాధించింది. ఫలితంగా ఆస్ట్రేలియా ప్రపంచ కప్ 2026 నుంచి లీగ్ దశలోనే అవుట్ అయ్యింది. ు20 ప్రపంచ కప్ 2009 తర్వాత ఆస్ట్రేలియా జట్టు లీగ్ దశలోనే టోర్నమెంట్ నుంచి వెళ్లిపోవడం ఇదే మొదటిసారి. జింబాబ్వే-ఐర్లాండ్ మ్యాచ్‌ను కీలకమైందిగా ఆస్ట్రేలియా భావించింది. కానీ వర్షం వారి ఆశలను అంచనాలు తలకిందులు చేసింది. పల్లెకెలె అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయ్యింది. తెల్లవారుజాము నుంచి పల్లెకెలెలో కంటిన్యూగా వర్షం పడుతోంది. మ్యాచ్ సమయంలో కూడా కుండపోత వాన పడుతూ ఉంది. రెండున్నర గంటల పాటు వేచి ఉన్నా సరే పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదు. దీంతో మ్యాచ్ రద్దు చేయాల్సి వచ్చింది. ఐర్లాండ్‌తో మ్యాచ్ జరిగి జింబాబ్వే ఓడిపోయి ఉంటే, ఆస్ట్రేలియా సెమీఫైనల్‌కు చేరుకునే ఆశలు సజీవంగా ఉండేవి. ఈరోజు ఐర్లాండ్ విజయంపై కంగారూలు ఆశలు పెట్టుకున్నారు. అయితే, వర్షం వారి ఆశలను పూర్తిగా దెబ్బతీసింది. ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు జింబాబ్వే అద్భుతంగా రాణించింది. సికందర్ రజా నేతృత్వంలోని జట్టు ఆస్ట్రేలియాను ఓడించి షాక్ ఇచ్చింది. దీంతో ప్రపంచ కప్‌లో అతిపెద్ద ఓటమిని ఆసిస్ ఎదుర్కొంది. జింబాబ్వే చేతిలో ఓడిపోయిన తర్వాత, సోమవారం కంగారూలు శ్రీలంక చేతిలో కూడా ఓడిపోయారు. ఇప్పుడు, ఆస్ట్రేలియా టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది. జింబాబ్వే టీ20 ప్రపంచ కప్‌లో సూపర్ 8 దశకు చేరుకోవడం ఇదే తొలిసారి. 2024లో ప్రపంచ కప్ ఫార్మాట్ మార్చిన తర్వాత, జింబాబ్వే గ్రూప్ దశను దాటడం ఇదే తొలిసారి. అయితే, టీ20 ప్రపంచ కప్‌లో జింబాబ్వే గ్రూప్ దశను దాటి ముందుకు సాగడం ఇది రెండోసారి మాత్రమే. 2022లో వారు చివరి 12 స్థానాలకు చేరుకున్నారు, కానీ ఫార్మాట్ మార్పు




తర్వాత వారికి ఇదే తొలి సూపర్ 8. ఇప్పటివరకు జరిగిన మూడు మ్యాచ్‌ల్లో ఆస్ట్రేలియా ఒకే ఒక్క విజయం సాధించింది. జింబాబ్వే తమ రెండు మ్యాచ్‌ల్లోనూ గెలిచింది. ఐర్లాండ్ జింబాబ్వేపై ఏదో ఒక విధంగా గెలవాలని ఆస్ట్రేలియా ఆశించింది. ఆస్ట్రేలియా సూపర్ 8 ఆశలను సజీవంగా ఉంచుతుంది భావించింది. అయితే, మ్యాచ్ డ్రాగా ముగియడంతో, జింబాబ్వే మొత్తం పాయింట్లు ఐదుకి చేరుకున్నాయి. ఆస్ట్రేలియా నాలుగు పాయింట్లతో మిగిలిపోయింది.




## పసిడి, రజతం కొనుగోలు చేసే వారికి గుడ్ న్యూస్

ఇటీవల ఆకాశాన్ని తాకిన బంగారం, వెండి ధరలు క్రమక్రమంగా నేలకు దిగి వస్తున్నాయి. తాజాగా పుత్తడి, రజతం ధరలు నిన్నటి కంటే ఈ రోజు మరి కాస్త తగ్గాయి. ఈ రోజు వీటిని కొనుగోలు చేసే వారికి గుడ్ న్యూస్ అనే చెప్పాలి.

పసిడి, రజతం కొనుగోలు చేసే వారికి గుడ్ న్యూస్

అమెరికా ఆర్థిక గణాంకాలు వెలువడుతున్న వేళ.. భారత దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు భారీగా తగ్గాయి. గత కొన్ని వారాలుగా రికార్డు స్థాయిలో పెరిగిన బంగారం ధరలు.. సోమ, మంగళవారాల్లో ఆకాశం నుంచి భూమికి దిగి వస్తున్నాయి. పెట్టుబడిదారులు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం, అంతర్జాతీయ మార్కెట్‌లో నెలకున్న అనిశ్చితి దీనికి కారణమని అంచనాలు వెలువడుతున్నాయి.

దేశీ మార్కెట్‌లో మంగళవారం ఉదయం 11 గంటలకు 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,060 పలుకుతోంది. ఇదే బంగారం ధర సోమవారం రూ.1,56,590గా ఉంది. అంటే ఈ రోజు బంగారం ధర రూ. 1,530 మేర తగ్గింది. ఇక వెండి సోమవారం రూ. 2,68,000గా ఉండగా.. మంగళవారం రూ. 2,60,000 పలుకుతోంది. అంటే కిలో వెండి ధర ఈ రోజు రూ. 8 వేలు తగ్గింది.

ఇక హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,54,910గా ఉంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే రూ.1,530 తగ్గింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,42,000గా ఉంది.

# 2035 నాటికి రిటైల్ వ్యాపారం..




ముంబై: దేశంలో రిటైల్ వ్యాపారం శరవేగంగా విస్తరిస్తోంది. 2025 నాటికి రూ.90 లక్షల కోట్ల నుంచి రూ.95 లక్షల కోట్ల మధ్య ఉన్న ఈ వ్యాపారం 2035 నాటికి రూ.210 లక్షల కోట్ల నుంచి రూ.215 లక్షల కోట్లకు చేరనుంది. భారత రిటైల్ వ్యాపారంపై బోస్టన్ కన్సల్టెన్సీ గ్రూప్ (బీసీజీ), రిటైలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఆర్ఏఐ) సంయుక్తంగా విడుదల చేసిన ఒక నివేదిక ఈ విషయం పేర్కొంది. ప్రపంచంలో మరే దేశంలోనూ వచ్చే పదేళ్లలో రిటైల్ వ్యాపార వృద్ధి రేటు ఈ స్థాయిలో ఉండదని తెలిపింది. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా (వికసిత్ భారత్) ఎదగాలన్న ప్రభుత్వ సంకల్పం ఇందుకు దోహదం చేయనుందని పేర్కొంది. అయితే రిటైల్ వ్యాపార సంస్థల వృద్ధి క్రమశిక్షణతో కూడిన కార్యాచరణ, దృష్టి పెట్టాల్సిన అంశాలపై స్పష్టతలపై ఆధారపడి ఉంటుందని నివేదిక స్పష్టం చేసింది.

'ఏఐ' ప్రేరక శక్తి: అన్ని రంగాల్లానే రిటైల్ వ్యాపార విస్తరణ కూడా ఏఐ అమలుపై ఆధారపడి ఉంటుందని బీసీజీ-ఆర్ఏఐ నివేదిక పేర్కొంది. వినియోగదారుల నిర్ణయాలను టెక్నాలజీ ముఖ్యంగా ఏఐ తీవ్రంగా ప్రభావితం చేస్తున్న విషయాన్ని నివేదిక గుర్తు చేసింది. జెనరేటివ్ ఏఐ ప్రయోగాత్మక దశ నుంచి విస్తృత వాడుక దశకు చేరిందని పేర్కొంది. అమెరికా పట్టణ వినియోగదారుల్లో ఇప్పటికే 42 శాతం మంది కొనుగోలు నిర్ణయాలను జెనరేటివ్ ఏఐ ప్రభావితం చేస్తున్న విషయాన్ని గుర్తు చేసింది. మన దేశ పట్టణ వినియోగదారులు కూడా రోజురోజుకీ ఈ టెక్నాలజీకి అలవాటు పడతారని అంచనా వేసింది. రిటైల్ వ్యాపార రంగంలో సంస్థాగత మార్పులు, వినియోగదారులతో సంబంధాలు,
నిర్వహణా విధానాలను మెరుగు పరచడంలో ఏఐ కీలక పాత్ర వహిస్తుందని నివేదిక తెలిపింది. దీంతో వాటి నిర్వహణా సామర్థ్యమూ 40 నుంచి 60 శాతం మెరుగు పడుతుందని అంచనా వేసింది.



## స్థిరాస్తి మార్కెట్ దూకుడు

న్యూఢిల్లీ: అప్పుడప్పుడు కొన్ని ఆటుపోట్లు ఉన్నా దేశంలో స్థిరాస్తి (రియల్టీ) మార్కెట్ స్థిరంగా అభివృద్ధి చెందుతోంది. 2030 నాటికి ఈ మార్కెట్ రూ.88 లక్షల కోట్ల స్థాయికి చేరుతుందని కన్సల్టెన్సీ సంస్థ కేపీఎంజీ-నరెడ్కో ఒక నివేదికలో తెలిపాయి. గత ఏడాది నమోదైన రూ.26.4 లక్షల కోట్లతో పోలిస్తే ఇది దాదాపు మూడు రెట్లు ఎక్కువ. 2047 నాటికి ఇది మరింత పెరిగి రూ.440.5 లక్షల కోట్ల నుంచి రూ.616.7 లక్షల కోట్ల స్థాయికి చేరే అవకాశం ఉందని కేపీఎంజీ ఇండియా గ్లోబల్ విభాగం హెడ్ నీరజ్ బన్సాల్ చెప్పారు. 'ది రోల్ ఆఫ్ ది రియల్ ఎస్టేట్ ఇన్ వికసిత్ భారత్, 2047' పేరుతో ఈ సంస్థలు ఈ మేరకు ఒక నివేదిక విడుదల చేశాయి. వికసిత్ భారత్ లక్ష్య సాధనలో స్థిరాస్తి రంగం వెన్నెముకగా మారనుందని పేర్కొంది.

## జంక్ ఫుడ్‌ను తింటే మెదడుకు ఇంత ప్రమాదకరమా..?



శరీర ఆరోగ్యానికి హానిని కలిగిస్తుంది. జంక్‌ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీర బరువు పెరగడం, షుగర్ వ్యాధి బారిన పడడం, గుండె సమస్యలు వస్తాయన్న సంగతి అందరికీ తెలుసు. అయితే జంక్‌ఫుడ్ ను తీసుకోవడం వల్ల కేవలం శరీర ఆరోగ్యమే కాదు మెదడు పనితీరు కూడా మారుతుందని వైద్యులు చెబుతున్నారు. జంక్‌ఫుడ్ ను తీసుకోవడం వల్ల మెదడుపై ప్రతికూల ప్రభావం పడుతుందని మెదడు ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఎక్కువగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. జంక్‌ఫుడ్ మెదడు ఆరోగ్యాన్ని ఏవిధంగా ప్రభావితం చేస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.

డిప్రెషన్ లక్షణాలు..

,, జ్ఞాపకశక్తి తగ్గుతుంది. మెదడులో కొత్త జ్ఞాపకాలను ఏర్పరచడంలో హిప్పోకాంపస్ కీలకంగా పని చేస్తుంది. జంక్‌ఫుడ్ ను తీసుకోవడం వల్ల జ్ఞాపకశక్తితో పాటు అభిజ్ఞా పనితీరు కూడా తగ్గుతుంది. జంక్‌ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం వల్ల బీడీఎన్ఎఫ్ తగ్గుతుంది. నేర్చుకోవడానికి అవసరమైన పరమాణు మార్గాలు మొద్దుబారతాయి. బీడీఎన్ఎఫ్ ఎక్కువ కాలం పాటు అణచి ఉండడం వల్ల మెదడు తక్కువ అనుకూలంగా, స్థితిస్థాపకంగా మారుతుంది. స్నాక్స్, చక్కెర పానీయాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల డిప్రెషన్ లక్షణాలు ఎక్కువవుతాయి. న్యూరోట్రాన్స్‌మిటర్లు, మైక్రోబయోమ్ లలో మార్పులు వస్తాయి. మానసిక స్థితి దిగజారుతుంది.

మానసిక స్థితిపై ప్రభావం..

జంక్‌ఫుడ్ మెదడు డోపమైన్ మార్గాలను అతిగా ప్రేరేపిస్తాయి. దీంతో జంక్‌ఫుడ్ వ్యసనంగా మారే అవకాశం ఉంది. ఇది అతిగా తినడానికి కూడా దారి తీసే అవకాశం ఉంది. అధిక సంతృప్త కొవ్వులు మెదడు రోగనిరోధక కణాలైన మైక్రోగ్లియాను సక్రియం చేస్తాయి. దీర్ఘకాలిక న్యూరో ఇన్‌ఫ్లామేషన్ న్యూరల్ నెట్ వర్క్ లను దెబ్బతీస్తుంది.

మానసిక స్థితితో పాటు జ్ఞానం కూడా తగ్గుతుంది. మెదడు పనిచేయకుండా పోయే అవకాశం కూడా ఉంది. జంక్‌ఫుడ్ హృదయ సంబంధ సమస్యలను, వాస్కులర్ ప్రమాదాన్ని పెంచుతుంది. వాస్కులర్ దెబ్బతినడం వల్ల మెదడుకు రక్తం, ఆక్సిజన్ సరఫరా తగ్గుతుంది. దీని వల్ల అభిజ్ఞా పనితీరు తగ్గుతుంది. జంక్‌ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం వల్ల ప్రేగుల్లో మెదడు పనితీరును దెబ్బతీసే సూక్ష్మక్రిములు ఎక్కువగా తయారవుతాయి.

## 6 నెలల పాటు మద్యం సేవించడం మానేస్తే కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఇవే..!

మద్యం సేవించడం ఆరోగ్యానికి హానికరమన్న విషయం మనందరికి తెలిసిందే. మద్యం సేవించడం వల్ల కాలేయ ఆరోగ్యంతో పాటు మొత్తం శరీర ఆరోగ్యం కూడా పాడవుతుంది. ఈ మధ్య కాలంలో చాలా మందికి ఆరోగ్యం మీద స్పృహ రావడంతో మద్యానికి చాలా మంది దూరంగా ఉంటున్నారు. మద్యం తీసుకోవడం 6 నెలల పాటు మానేయడం వల్ల శరీర ఆరోగ్యం మొత్తం గణనీయంగా మెరుగుపడుతుంది. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడడాన్ని గమనించవచ్చని వైద్యులు చెబుతున్నారు. మద్యం మానేయడం వల్ల శరీరం తనని తాను మరమ్మత్తు చేసుకోవడానికి కావల్సినంత సమయం లభిస్తుంది. కాలేయ పనితీరు మెరుగుపడడంతో పాటు నిద్ర నాణ్యత పెరుగుతుంది. స్పష్టమైన చర్మాన్ని సొంతం చేసుకోవచ్చు. శరీరం పోషకాలను గ్రహించే సామర్థ్యం పెరుగుతుంది.

లివర్ ఆరోగ్యం సాధారణ స్థితికి..

మద్యం సేవించడం మానేయడం ద్వారా అనేక లాభాలను సొంతం చేసుకోవచ్చు. ఆరు నెలల పాటు మద్యాన్ని మానేయడం వల్ల శరీర ఆరోగ్యం ఏవిధంగా మెరుగుపడుతుందో ఇప్పుడు తెలుసుకుందాం. ఆల్కహాల్ ను తీసుకోవడం వల్ల కొవ్వు కాలేయం, కాలేయ వాపు వంటి సమస్యలు రావడంతో పాటు కాలేయ ఆరోగ్యం దెబ్బతింటుంది. మద్యం మానేయడం వల్ల కాలేయానికి తిరిగి విశ్రాంతి లభిస్తుంది. కాలేయం దానిని తిరిగి మరమ్మత్తు చేసుకుంటుంది. కొవ్వునిల్వలు తగ్గుతాయి. కాలేయ ఎంజైమ్ లు తిరిగి సాధారణ స్థాయికి వస్తాయి. మద్యం సేవించడం వల్ల నిద్ర చక్రాలకు, నిద్రకు అంతరాయం కలుగుతుంది. మద్యం మానేయడం వల్ల నిద్ర నాణ్యత పెరుగుతుంది. మరింత ఉత్సాహంగా పని చేసుకోగలుగుతారు.

బరువు అదుపులో..

ఆల్కహాల్ తీసుకోవడం వల్ల శరీరానికి క్యాలరీలు ఎక్కువగా అందుతాయి. దీంతో శరీర బరువు పెరుగుతుంది. ఆల్కహాల్ మానేయడం వల్ల క్యాలరీలు తక్కువగా అందుతాయి. దీంతో శరీర జీవక్రియ పెరగడంతో పాటు బరువు కూడా అదుపులో ఉంటుంది. ఆల్కహాల్ ఆందోళన, నిరాశ వంటి వాటిని మరింత తీవ్రతరం చేస్తుంది. మద్యం మానేయడం వల్ల న్యూరోట్రాన్స్‌మిటర్ సమతుల్యత స్థిరీకరించడం ప్రారంభమవుతుంది. దీని వల్ల మానసిక స్థితి మెరుగుపడుతుంది. ఆందోళన తగ్గుతుంది. మానసికంగా మరింత



స్పష్టంగా ఉన్నట్టు అనిపిస్తుంది. ఆల్కహాల్ చర్మాన్ని డీహైడ్రేషన్ బారిన పడేలా చేస్తుంది. దీంతో దద్దుర్లు, చర్మం రంగు మారడం వంటి సమస్యలు తలెత్తుతాయి. మద్యం మానేయడం వల్ల చర్మానికి తగినంత తేమ అందుతుంది. చర్మం కాంతివంతంగా తయారవుతుంది. మొటిమలు, దద్దుర్లు వంటి సమస్యలు తగ్గుతాయి.

రోగ నిరోధక శక్తి పెరుగుదల..

మద్యం మానేయడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది. ఇన్ఫెక్షన్ లు దరి చేరకుండా ఉంటాయి. జలుబు, జ్వరం వంటి సమస్యలతో పోరాడే శక్తి పెరుగుతుంది. అధికంగా మద్యం సేవించడం వల్ల రక్తపోటుతో పాటు గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతుంది.

## కాఫీని తాగడంలో ఈ తప్పులు చేస్తున్నారా..? అలా చేస్తే ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది..!

మనలో చాలా మంది కాఫీని ఇష్టంగా తాగుతూ ఉంటారు. కాఫీకి ఉండే గొప్ప రుచి, దాని ఉత్తేజపరిచే ప్రభావాలే దానిని మరింత ఇష్టపడేలా చేస్తాయని చెప్పవచ్చు. కాఫీ తక్షణ శక్తిని ఇవ్వడంతో పాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. దీనిలో యాంటీ ఆక్సిడెంట్లతో పాటు పాలీఫినాల్స్ కూడా పుష్కలంగా ఉంటాయి. దీనిని తీసుకోవడం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. అయితే కాఫీని తీసుకునే విషయంలో చాలా మంది తప్పులు చేస్తున్నారని వైద్యులు చెబుతున్నారు. ఈ తప్పుల కారణంగా కాఫీ తీసుకోవడం వల్ల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. కాఫీ తీసుకునే విషయంలో చాలా మంది చేస్తున్న సాధారణ తప్పుల గురించి వైద్యుల మాటల్లో

చక్కెరకలపడం..

చాలా మంది కాఫీలో చక్కెర కలిపి తీసుకుంటారు. ఇలా తీసుకోవడం రుచిగా ఉన్నప్పటికీ చక్కెర రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను పెంచుతుంది. కనుక చక్కెరకు బదులుగా కాఫీ కొద్దిగా చల్లారిన తరువాత అందులో తేనె కలిపి తీసుకోవచ్చు. అలాగే



మాంక్ ఫ్రూట్ లేదా స్టీవియాను కలిపి తీసుకోవచ్చు. కాఫీ పంటకు పురుగు మందుల వినియోగం ఎక్కువగా ఉంటుంది. పురుగు మందులు ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపిస్తాయి. కనుక అధిక సేంద్రీయ నాణ్యత కలిగిన కాఫీని మాత్రమే తీసుకోవాలి. యాసిడ్ రిఫ్లెక్స్ ఉన్న వారు తేలికపాటి రోస్ట్ కలిగిన కాఫీని తీసుకోవడం వల్ల లక్షణాలు మరింత ఎక్కువయ్యే అవకాశం ఉంటుంది. కనుక యాసిడ్ రిఫ్లెక్స్ ఉన్న వారు ముదురు రంగు రోస్ట్ కలిగిన కాఫీగింజలను తీసుకోవాలి. కాఫీ తీసుకునే విషయంలో చాలా మంది ఇలాంటి తప్పులు చేస్తున్నారని వైద్యులు చెబుతున్నారు. ఈ తప్పుల కారణంగా కాఫీ ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపిస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

వీటిని పాటించాలి..ఇక కాఫీ తీసుకునే వారు ఇప్పుడు చెప్పే కొన్ని చిట్కాలను పాటించడం వల్ల కాఫీ వల్ల అధిక ప్రయోజనాలను పొందవచ్చు.

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
RNI APTEL / 2018/76380
సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక




# వారణాసిలో శివభక్తుడిగా కనిపిస్తా

భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి'పై రోజురోజుకూ ఆసక్తి పెరుగుతోంది. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, దర్శకధీరుడు ఎస్. ఎస్. రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం పాన్ వరల్డ్ స్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటి వరకు సినిమా విషయాలపై గోప్యత పాటించిన రాజమౌళి, ఇటీవల ఒక్కో అప్డేట్‌ను బయట పెడుతూ అభిమానుల్లో హైప్‌ను మరింత పెంచుతున్నారు. ఈ సినిమాలో మహేష్ బాబు 'రుద్ర' అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుండగా, బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా 'మందాకిని' పాత్రలో నటిస్తోంది. మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ' పాత్రలో కనిపించనున్నాడు. ఈ ముగ్గురు ప్రధాన పాత్రల ఫస్ట్ లుక్స్‌ను ఇప్పటికే చిత్రబృందం విడుదల చేయగా, టైటిల్ టీజర్ ద్వారా 'వారణాసి వరల్డ్' ఎలా ఉండబోతుందో ఒక విజువల్ శాంపిల్‌ను చూపించారు. ఓ హాలీవుడ్ ఇంటర్వ్యూలో రాజమౌళి సినిమా జానర్, కథ నేపథ్యంపై స్వల్ప హింట్స్ కూడా ఇచ్చారు. ఇదిలా ఉండగా, ఈ చిత్రంలో రామాయణానికి సంబంధించిన ఓ ఎపిసోడ్ కూడా ఉండబోతుందని రాజమౌళి స్వయంగా వెల్లడించారు. కొన్ని నిమిషాల పాటు మహేష్ బాబు శ్రీరాముడి పాత్రలో కనిపించనున్నట్లు తెలిపారు. ఆ ఎపిసోడ్ షూటింగ్ ఇప్పటికే పూర్తయ్యిందని, ప్రస్తుతం వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయని సమాచారం. ఈ అంశం సినిమా మీద అంచనాలను మరింత పెంచింది. ఇక తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన మరో ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ ఈ సినిమాలో నటిస్తున్న విషయం కొంతకాలం క్రితమే వెల్లడించగా, ఇప్పుడు తన పాత్రను కూడా స్వయంగా బయటపెట్టారు.

ఇటీవల ఓ న్యూస్ ఛానల్ డిబేట్‌లో పాల్గొన్న ఆయన, 'వారణాసి' చిత్రంలో తాను మహా శివభక్తుడి పాత్ర పోషిస్తున్నానని తెలిపారు. ఈ పాత్ర తన నటనా జీవితంలో మరో ప్రత్యేకమైన మైలురాయిగా నిలుస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.






# మల్టీప్లెక్స్ చైన్ లింక్‌పై మహేశ్ మరింత ఆసక్తి!





ఊమహేశ్ బాబు మల్టీప్లెక్స్ థియేటర్స్ నిర్మాణంపై దృష్టి పెట్టారు. ఇప్పటికే బెంగళూరులో ఎ.ఎం.బి. థియేటర్స్ ప్రారంభించిన మహేశ్ త్వరలో చెన్నయ్, గోవాలోనూ మల్టిప్లెక్స్ థియేటర్స్‌ను నిర్మించ బోతున్నారు. మల్టీప్లెక్స్ చైన్ లింక్‌పై మహేశ్ మరింత ఆసక్తి!

ప్రిన్స్ మహేశ్ బాబు నటన మీదే కాదు... మల్టీప్లెక్స్ బిజినెస్ మీద కూడా పూర్తి స్థాయిలో దృష్టి పెట్టాడు. ఇప్పటికే ఏషియన్ ఫిలిమ్స్ అధినేత సునీల్ నారంగ్‌తో కలిసి హైదరాబాద్ గచ్చిబౌలి ప్రాంతంలో 'ఎ.ఎం.బి. సినిమాస్' ని స్థాపించిన మహేశ్ బాబు ఇప్పుడు వాటిని మరింతగా విస్తరిస్తున్నాడు. జనవరి 16న బెంగళూరులోని గాంధీనగర్ లో కపాలి థియేటర్ స్థానంలో మహేశ్ బాబు 'ఎ.ఎం.బి. సినిమాస్ కపాలి'ని ప్రారంభించాడు. ఇందులో ఏకంగా తొమ్మిది అత్యాధునిక స్క్రీన్స్ ఉన్నాయి. బెంగళూరు వాసులకు ఈ థియేటర్స్ సరికొత్త అనుభూతిని కలిగిస్తున్నాయి. అలానే ప్రస్తుతం హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్ లో సుదర్శన్ 70 ఎం.ఎం. ఉన్న చోట, హాకీం పేట్ లోనూ ఎ.ఎం.బి. సినిమాస్ ప్రారంభిస్తున్నాడు.

# సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తున్నా



హే బలవంత్ హీరోయిన్ శివాని నగరం 'ఇది సుహాస్‌తో నా రెండో సినిమా. కెరీర్‌లో నా మూడో సినిమా. ఇంతకు ముందు చేసిన సినిమాలో ఇంటెన్స్ క్యారెక్టర్ చేశాను. ఇందులో లైటర్ వెయిన్‌లో సాగే ఎంటర్‌టైన్‌మెంట్ పాత్ర. ఎంజాయ్‌చేస్తూ ఈ పాత్ర చేశా. వినోదంతోపాటు ఇందులో ఫాదర్ అండ్ సన్ ఎమోషన్ కూడా బావుంటుంది' అని శివాని నగరం అన్నారు. సుహాస్‌కి జోడీగా ఆమె నటించిన చిత్రం 'హే బలవంత్'. 'హే భగవాన్' అనే టైటిల్‌తో రూపొందిన ఈ సినిమాను కొన్ని కారణాల దృష్ట్యా 'హే బలవంత్'గా మార్చారు. గోపీ అచ్చర దర్శకుడు. బి.నరేంద్రరెడ్డి నిర్మాత. బన్నీవాస్, వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఈ నెల 20న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో శివాని నగరం విలేకరులతో ముచ్చటించింది. 'వినగానే నచ్చిన కథ ఇది. వినోదంతోపాటు కలర్‌ఫుల్ విజువల్స్, మంచి మ్యూజిక్ కూడా ఇందు లో ఉంది. నా పాత్ర, సుహాస్ పాత్ర, నరేష్, వెన్నెల కిశోర్ ఇలా అన్ని పాత్రలూ మిమ్మల్ని నవ్విస్తాయి. సుహాస్ మంచి నటుడు, ఫ్రెండ్లీ కూడా. ఇందులో మా కాంబినేషన్ సీన్స్‌ని ఆడియన్స్ ఎంజాయ్ చేస్తారు' అని చెప్పారు. తెలుగు మాత్రమే కాక, ఇతర భాషల నుంచి కూడా అవకాశాలు వస్తున్నాయని, సెలక్టీవ్‌గా సినిమాలు చేస్తున్నానని, తమిళంలో రెండు సినిమాలు నిర్మాణ దశలో ఉన్నాయని, తెలుగులో రెండు సినిమాలు చర్చల దశలో ఉన్నాయని శివాని నగరం తెలిపారు.







# సేయాన్‌తో వస్తున్న శివకార్తికేయన్

కోలీవుడ్ సెన్సేషనల్ స్టార్ శివకార్తికేయన్ తన 26వ సినిమా అప్‌డేట్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తున్నారు. గతేడాది 'అమరన్' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న శివకార్తికేయన్- కమల్ హాసన్ కాంబో, ఇప్పుడు 'సేయోన్' అనే పవర్‌ఫుల్ ప్రాజెక్ట్‌తో మళ్ళీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఫిబ్రవరి 16న ఈ చిత్ర టైటిల్‌తో ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన మేకర్స్ తాజాగా ఫస్ట్ గ్లింప్స్‌ను వదిలారు. ఫస్ట్ గ్లింప్స్‌లో శివకార్తికేయన్ సాంప్రదాయ ధోతీ, విభూతి మరియు రుద్రాక్షలతో కనిపిస్తూనే, చేతిలో కాగడా పట్టుకుని ఊగిపోతున్నట్లు కనిపిస్తున్నాడు. శివకార్తికేయన్ పాత్ర చూస్తుంటే.. ఈ సినిమా తమిళ దేవుడు మురుగన్ (సుబ్రహ్మణ్య స్వామి) అంశతో ముడిపడి ఉన్నట్లు తెలుస్తోంది. 'సేయోన్' అంటే రాజు అని అర్థం. మురుగన్‌ని తమిళంలో 'సేయోన్' అని కూడా పిలుస్తారు. లోకనాయకుడు కమల్ హాసన్ తన సొంత బ్యానర్ 'రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్' పై ఆర్. మహేంద్రన్ తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'అమరన్' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత వీరు కలిసి చేస్తున్న రెండో సినిమా కావడంతో ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రానికి శివకుమార్ మురుగేశన్ దర్శకత్వం వహిస్తున్నారు. ముందే శివకార్తికేయన్ ఆయన ప్రతిభను గుర్తించి ఈ భారీ అవకాశం ఇచ్చినట్లు సమాచారం.

# దురంధర్-2 మూవీకి ఆటకం



ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న 'ధురంధర్ 2' చిక్కుల్లో పడింది. ఈ సినిమా నిర్మాణ సంస్థ ముంబయిలో షూటింగ్ చేసుకోవడానికి వీల్లేదని దీనిపై బ్యాన్ విధించాలని బృహన్ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ బ్యాన్ ప్రభావం షూటింగ్‌పై పడనుంది. ముంబయిలో చిత్రీకరణకు అనుమతి ఇవ్వాలని నిర్మాణ సంస్థ అప్లై చేసుకోగా.. దానికి మున్సిపల్ కార్పొరేషన్ అనుమతులు ఇవ్వలేదు. అంతేకాకుండా దీనిపై శాశ్వతంగా బ్యాన్ విధించాలని ప్రభుత్వాన్ని కోరింది. గతంలో షూటింగ్ నిర్వహించిన సమయంలో టీమ్ నిబంధనలను ఉల్లంఘించిందని అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కార్పొరేషన్ వెల్లడించింది. ముంబయిలోని పలు వీధుల్లో ఇటీవల దీని షూటింగ్ జరిగిందని ఆ సమయంలో క్రాకర్లు, మండే పదార్థాలు ఉపయోగించారని అది షరతులను ఉల్లంఘించినట్లేనని అధికారులు పేర్కొన్నారు.

# స్టార్‌గా ఎదగడం మామూలు విషయం కాదు నటి మృణాళ్ ఠాకూర్



సినిమా ఇండస్ట్రీలో బ్యాక్‌గ్రౌండ్ లేకుండా వచ్చి స్టార్‌గా ఎదగడం అంటే చిన్న విషయం కాదు. అందులోను ముఖ్యంగా హీరోయిన్ లకు.. ఎంత అందంగా ఉన్నప్పటికి స్టార్ డమ్ సంపాదించుకోవాలి అంటే తిప్పలు పడాల్సిందే. కొంత మందికి అదృష్టం బాగుండి అవకాశాలు వస్తాయి అందులో మృణాల్ ఠాకూర్ ఒకరు. తన అందం, అభినయంతో సౌత్ నార్త్ ప్రేక్షకులను మాయ చేస్తున్న ఈ ముద్దుగుమ్మ, ప్రస్తుతం ఆమె నటించిన లేటెస్ట్ మూవీ 'దో దీవానే షెహర్ మే' విడుదల సిద్ధంగా ఉంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా మృణాల్ తన కెరీర్ తొలినాళ్లలో పడ్డ కష్టాలను పంచుకుంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంచి పాత్రల కోసం దర్శకుల వెంట పడటంలో ఏమాత్రం తప్పు లేదని మృణాల్ స్పష్టం చేశారు.. 'మనం ఒక పాత్ర కోసం ఎంత ఆకలితో ఉన్నామో తెలిస్తేనే దర్శకుల ఆలోచనా విధానం మారుతుంది' అని ఆమె అభిప్రాయపడ్డారు. తన తాజా చిత్రం 'దో దీవానే షెహర్ మే' అవకాశం కూడా అలానే వచ్చిందని ఆమె వెల్లడించారు. దర్శకుడు రవి ఉద్యావర్ తెరకెక్కించిన 'మామ్' సినిమా చూసి ఫిదా అయిపోయిన మృణాల్, నేరుగా ఆయన్ని కలిసి.. 'సర్, మనం సినిమా ఎప్పుడు చేస్తున్నాం?' అని అడిగేశారట. ఆమెలోని ఆ ధైర్యమే నేడు ఈ భారీ ప్రాజెక్టులో అవకాశం తెచ్చిపెట్టింది. గతాన్ని గుర్తుచేసుకుంటూ.. 'మొదట్లో నాకు పని ఎలా అడగాలో కూడా తెలియదు. 'ధురంధర్' డైరెక్టర్ ఆదిత్య ధర్ గారినే నేను మొదటిసారి అవకాశం అడిగాను. ఒక అవుట్‌సైడర్‌గా నా ముఖం వాళ్లకు కనిపించేలా చేసుకోవడానికి 'సర్, నేను ఇక్కడే ఉన్నాను.. నన్ను ఒకసారి కాస్ట్ చేయండి' అని బతిమిలాడేదాన్ని' అంటూ మృణాల్ ఎమోషనల్ అయ్యారు. ఆమె నటించిన ఈ రొమాంటిక్ డ్రామా ఫిబ్రవరి 20న థియేటర్లలోకి రానుంది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com